VISALAANDHRA Phone 5301 ఉదయం ★★ Regd No. H. 201

విశాలాంధ్ర

702925

సంపుటి 18 సంచిక 279] విజయవాడ 13—1—1969 సోమవారం [4 పేజీలు 12పై.

"విశాలాంధ్ర"
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు, ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44–00	....	రు. 58–00
6 నెలలకు	22–00	....	29–00
3 నెలలకు	11–25	....	14–50
నెలకు	3–75	....	5–00

పక్షుల ద్వారా విదేశీ మారకం

న్యూఢిల్లీ, జనవరి 12

మనకు పక్షులు కూడా విదేశీ మారకాన్ని సంపాదించి పెడుతున్నాయి.

విదేశీ మార్కెట్లలో వీని అమ్మకం ద్వారా రు. 75 లక్షలు లభించాయి. 1968 లో వచ్చిన మొత్తంకన్నా యిది రు 11.25 లక్షలు ఎక్కువ.

గత సంవత్సరం 150 రకాల 30 లక్షల పక్షులను మన దేశం విదేశ మార్కెట్లలో అమ్మింది.

ఇందులో ఒక బొమ్మ తన్నా తక్కిన బరువుగల పిచ్చుకలు కూడా వున్నాయి.

కేరళ ఐక్య సంఘటన విభేదాల పరిష్కార కృషి

మార్క్సిస్టు, కమ్యూనిస్టుపార్టీల నాయకుల సమావేశంలో

తిరువనంతపురం, జనవరి 12

కేరళ ప్రభుత్వంలో వున్న ఐక్య సంఘటన పార్టీల మధ్య ఏర్పడిన విభేదాల పరిష్కారానికి కమ్యూనిస్టుపార్టీ మార్క్సిస్టు పార్టీల మధ్య ఉన్నత స్థాయిలో యిక్కడ జరుతున్న సమావేశం నేటి ఉదయం ముగిసింది.

ఉభయపార్టీల నాయకులు జనవరి 9,10 తేదీలలో రెండుసార్లు సమావేశమయ్యారు.

ఐక్యసంఘటన ప్రయోజనాన్ని మరింత పటిష్టవంతం చేసేందుకు, ఐక్యసంఘటన లోని పార్టీల భిన్నరాజకీయ, సిద్ధాంత అభిప్రాయాలను అనుమతిస్తూనే, ఆయా పార్టీల మధ్య ఐక్యతను పటిష్ఠం చేసే సమస్యపై సంప్రతింపులు కేంద్రీకృత మయ్యాయి మార్క్సిస్టుపార్టీ ప్రతినిధి యు.యన్.ఐ. కి తెలిపారు.

ఈ సంప్రతింపుల విషయంలో మార్క్సిస్టు పార్టీ కొన్ని నిర్ణయాలు తీసుకుందనీ. కొద్దిరోజులలో ఇవే విధమైన చర్చలు కొనసాగించేందుకు మిగిలిన ఆరు భాగస్వామిపార్టీలకు ఆహ్వానాలు పంపామనీ. ఆ ప్రతినిధి తెలిపారు.

నేటి సమావేశంలో శ్రీయుతులు అచ్యుత మీనన్, కుమారన్, దార్గవన్, రాఘవన్, ఎ. కె. గోపాలన్, నీహెచ్, కనరన్, ఇ. కె. నాయార్, చాతున్ని ప్రభృతులు పాల్గొన్నారు.

కేరళలో ట్రాక్టర్ల విన్యాసం

పాల్‌ఘాట్, జనవరి 12

వ్యవసాయ యాంత్రీకరణ సత్ఫలితాలను గురించి రైతులకు వివరించడానికి నిన్న యిక్కడ కేరళ చరిత్రలో ప్రప్రథమంగా ట్రాక్టర్ల విన్యాసం జరిగింది.

పాలక్కాడ్‌పరం. నూతనంగా ఏర్పాటైన కేరళ వ్యవసాయాధార పరిశ్రమల కార్పొరేషన్‌ల సంయుక్త ఆధ్వర్యాన ఆ విన్యాసం జరిగింది.

జిల్లాలోని వివిధ ప్రాంతాలలోని రైతులకు చెందిన 150 ట్రాక్టర్లు పోట్టు మైదానంలోకి వచ్చిన అనంతరం వరుస ప్రకారం పట్టణమంతా చుట్టు మిట్టి వచ్చాయి

విన్యాసం ముగింపు సందర్భంగా వ్యవసాయాధార పరిశ్రమల కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీ ఇ.పి. గోపాలన్ మాట్లాడుతూ తూపాపూట్ జిల్లాలో 500 ట్రాక్టర్లు ఉన్నాయి. అని అన్నారు. భవిష్యత్తులో ట్రాక్టర్లను రైతులకు కార్పొరేషన్ సరఫరా చేస్తుందని తెలిపారు.

త్వరలోనే సోవియట్ నుంచి 200 ట్రాక్టర్లు రానున్నాయి. వ్యవసాయ పరికరాల సరఫరా పెంచడానికి, తయారీకి వర్క్‌షాపులను ప్రారంభించడానికి కార్పొరేషన్ ప్రతిపాదనలు చేసిందని ఆయన అన్నారు.

లీ షావ్‌చీ ద్రోహిఅట

మావో వర్ణన

టోక్యో, జనవరి 11

తొలగింపబడిన చైనా అధ్యక్షుడు లీషావ్‌చీ, ద్రోహి అనీ, నీచుడనీ, ఆయన భార్యను అమెరికాగూఢచారిఅనీ చైనాకమ్యూనిస్టుపార్టీ చైతన్య మావో ముందేపేరు.

గత లక్షోజియో 13 నుండి 31 వ తేదీవరకు పెకింగ్‌లో జరిగిన చైనా కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ 12 వ విస్తృత సమావేశంలో ప్రవేశపెట్టిన అధికార ఎత్తులో లీ షావ్ చీ పై విధంగా నిందించినట్లు పాక్ వార్తలు తెలియజేస్తున్నాయి.

తమకు అ ఎత్తం యిటీవల లభించిందని తాము చెప్పిన విషయం అందులో వుందనీ వారు తెలియజేశారు.

హరియానాలో అడవులను పెంచదలిచారట!

ఆ చెట్టును.డ ఈ చెట్టుకు, ఈ చెట్టునుండి ఆ చెట్టుకు మారు "కాంగ్రెస్" ఫిరాయింపు కోతులకు మంచి అనుకూలంగా ఉండవచ్చు.

—By agreement With Sankar's Weekly

4 వ తరగతి రేవు కార్మికుల వేతనాల గ్రేడు పెంపు

పోర్టు అండ్ డాక్ వర్కర్సు వేజ్ బోర్డు ఏకగ్రీవ సిఫార్సు

కలకత్తా జనవరి 12

ప్రధానమైన రేవులలో పని చేస్తున్న 4 వ తరగతి ఉద్యోగుల వేతనాల గ్రేడును పెంచాలని రేవు కార్మికుల వేజ్ బోర్డు ఏకగ్రీవంగా సిఫార్సు చేసింది.

ప్రస్తుతంవున్న 70-110 రూపాయల గ్రేడ్‌ను 100-160 రూపాయలకు పెంచాలని వేజ్‌బోర్డు సిఫార్సులో తెలియచేసింది

మూలవేతనంలో 16 శాతం గృహవసతి అలవెన్సు, కంపెన్సేటరీ అలవెన్సు 10శాతం వుండాలని వేజ్‌బోర్డు నిర్ణయించినట్లు తెలుస్తున్నది. కరువుభత్యం రు. 72 రూపాయలు వుంటుంది.

మూడవ తరగతి ఉద్యోగుల వేతనాల విషయం జనవరి 31 వ తేదీన జరిగే తుది వేజ్‌బోర్డు సమావేశంలో నిర్ణయిస్తారు.

ఐదవ ప్రణాళిక ఆఖరుకు మరో రెండు ఉక్కు ఫ్యాక్టరీలు

న్యూఢిల్లీ, జనవరి 12

పెరుగుతున్న దేశీయఅవసరాల దృష్ట్యాను ఎగుమతి గిరాకీల దృష్ట్యాను ఐదవ ప్రణాళికాంతానికి 30 లక్షల టన్నుల ఉత్పత్తి శక్తిగల రెండు కొత్త ఉక్కుఫ్యాక్టరీలను దేశంలో నెలకొల్పాలని ఉక్కుపై నియమింపబడిన సారథ్యబృంద ఉపసంఘం తెలియజేసింది.

1973-74 నాటికి ఫౌండ్రీలకు పనికివచ్చే దుక్కా ఇనుము 19 లక్షల 50 వేల టన్నుల వరకు అవసరం ఏర్పడుతుందనీ, 1978-79 నాటికి 28 లక్షల 20 వేల టన్నుల వరకు పెరుగుతుందని ఉపసంఘం తెలియజేసింది.

1973-74 నాటికి ఉక్కు ఎగుమతులు 13 లక్షల టన్నులకు, దుక్కా ఇనుము ఎగుమతులు 10 లక్షల టన్నులకు పెరుగుతుందనీ, 1978-79 నాటికి ఉక్కు ఎగుమతి 18 లక్షల టన్నులకు, దుక్కా ఇనుము 15 లక్షల టన్నులకు పెరిగుతుందని అంచనా వేసింది.

ప్రణాళికా కాలంలో దేశంలోని యావత్తు ఉక్కు అవసరాలను బొకారోతోసహా ప్రస్తుతం దేశంలోవున్న ఉక్కుఫ్యాక్టరీలు తీర్చగలవని, తెలియ జేసింది.

చక్కెర అధిక దిగుబడికి కొత్తవకం పద్ధతి

జైపూరు, జనవరి 12

చెరకు, బీట్‌రూట్‌ల నుండి మురికొంత ఎక్కువగా పంచదార దిగుబడి చేసేందుకు రాజస్థాన్‌లోని గంగానగర్‌వద్ద రు. 80 లక్షల వ్యయంలో ఏర్పాటుకలగ 'డిఫ్యూజన్' ఫ్యాక్టరీని నెలకొల్పటం జరుగుతుందని ప్రణాళిక ప్రతినిధి తెలియచేశారు.

సీజన్‌కి 65 000 క్వింటాళ్ళ చొప్పున పంచదార ఉత్పత్తి చేయగల ఈ ఫ్యాక్టరీ ప్రణాళిక తుదిరూపాన్ని నివ్వటం జరిగిందని ఆ ప్రతినిధి తెలియచేశారు. మామూలు ఫ్యాక్టరీలకన్న ఈ సూతన 'డిఫ్యూజన్' పద్ధతిని ఉపయోగించటం వలన 0.3 శాతం ఎక్కువగా పంచదార దిగుబడి అవుతుందని దీనివలన అదనంగా రు. 440.000 లాభం వస్తుందని ఆయన తెలియచేశారు.

ప్రస్తుతం గంగానగర్ పంచదార మిల్లులో ఏటా 65.000 టన్నుల పంచదార ఉత్పత్తి అవుతుందని, వచ్చే సంవత్సరంలో బీట్‌రూట్‌ను మరికొంత ఉపయోగించటం ద్వారా తంచదార ఉత్పత్తి రు. 140.00 క్వింటాళ్ళకు పెరగగలదనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

4 వ రక్షణ ప్రణాళికలో విమాన, నౌకా దళాల పెంపుకు ప్రాధాన్యత

న్యూఢిల్లీ, జనవరి 12

విమానం, నౌకా దళాలను పటిష్టవంతం చేసేందుకు 1969-74 రక్షణ ప్రణాళికలో అధిక ప్రాధాన్యతను యిస్తారు.

చైనా దురాక్రమణ తరువాత సైనికశాఖ 1963-64 సంవత్సరంలోనే తన లక్ష్యాన్ని చేరుకున్నది. అయితే విమాన దళం మాత్రం తన లక్ష్యాన్ని చేరుకోలేక వెనుకబడివున్నది.

ప్రస్తుతం సైనికబలం సంఖ్య 8,25 000 1968 మార్చిలో ఆఖరయిన ప్రణాళికా కాలం ఆఖరికికూడ విమానదళం 45 స్క్వాడ్రన్‌లను ఏర్పాటు చేయాలనే లక్ష్యాన్ని చేరుకోలేక పోయింది

1963 ప్రణాళికలో నిర్లక్ష్యం చేసిన నావికా దళం, 1965 లో జరిగిన పాకిస్తాన్ ఆక్రమణ తరువాత, తమ శక్తిని పటిష్టవంతమొనర్చుకోవాలనే విషయాన్ని గుర్తించింది.

ఇరాన్-భారత్‌లమధ్య సహకారాభివృద్ధి

ఇరాన్ రాజు అభిభాషణ

బొంబాయి, జనవరి 12

భారత్-ఇరాన్‌ల మధ్య ఆర్థిక వాణిజ్యాభివృద్ధి సహకారం మరింత బలపడగలదనే ఆశాభావాన్ని ఇరాన్ రాజు నేడు వ్యక్తం చేశారు.

భారత్-ఇరాన్‌లు స్నేహదేశాలు. విద్యుచ్ఛక్తి పథకం అభివృద్ధిలో రెండు దేశాలు భాగస్వామ్యం వహించటం అర్థవంతంగా వుంటుందని ఆయన అన్నారు. ఆయన తన ప్రసంగంను ప్రారంభించటంలోనే కరెంటు పోయి రైట్లు అరిపోవటంతో విద్యుచ్ఛక్తి చేసే గమ్యత్తులలో ఇది ఒకటని హాస్యోక్తిగా ఆయన అన్నారు. ఇరాన్ అవసరాలను తీర్చేందుకు ప్రస్తుతం తమ దేశంలో జరుగుతున్న విద్యుత్ ఉత్పత్తి సరిపోదని కమిటి గ్రూపు పరిశ్రమలు ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

విశాలాంధ్ర
సంక్రాంతి ప్రత్యేక సంచిక
14-1-69 మంగళవారం
16 పేజీలతో వెలువడుతుంది
ధర 0-18 పై. మాత్రమే
పాఠకులు, ఏజంట్లు గమనించ గోర్తాము.
—మేనేజరు 'విశాలాంధ్ర'

"కమ్యూనిస్టు"
జనవరి, 69 సంచిక
యీక్రింది వ్యాసాలతో యీనెల 20 వ తేదీన వెలువడుతోంది
1. కామ్రేడ్ అధికారి డెబ్బయ్యవ జన్మదినం — కామ్రేడ్ ఎస్. కె. కృష్ణన్
2. ప్రజా కమ్యూనిస్టుపార్టీ నిర్మాణంకోసం పార్టీ సభ్యత్వ ఉద్యమాన్ని జయప్రదం చేయండి — కామ్రేడ్ జి. ఎల్లమందారెడ్డి
3. రాష్ట్ర మహిళా కార్యకర్తల పాఠశాల — కామ్రేడ్ వై. విజయకుమార్
4. ఆంధ్రప్రదేశ్ ప్రజాసేవాదళ శిక్షణా శిబిర అనుభూతి — కామ్రేడ్ ప్రతాపరెడ్డి
5. ఢిల్లీలో హిందీ భాషా ప్రాంత ప్రజాసేవాదళ శిక్షణా శిబిరం — కామ్రేడ్ బల్‌జోర్ సింగ్
6. ప్రజాందోళనలో కొత్త ప్రయోగం — కామ్రేడ్ అచ్యుతమీనన్
7. వర్గదృక్పథము - అంతర్జాతీయత — కామ్రేడ్ జోల్టాన్ కొమోసిన్

భారతదేశంలో కార్మికుల దుర్భర జీవన పరిస్థితి

లేబర్ కమిషన్ అధ్యయన బృందం నివేదికవెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 12

దేశంలోని కార్మికుల పరిస్థితి అధ్వాన్నంగా వున్నదనీ, గృహ వసతి సౌకర్యాలు అసంతృప్తిగా వున్నాయనీ, పౌష్టికాహారం కొరత, పారిశుధ్యంలేమి మురికివాడల్లో నివసిస్తున్న మూలంగా వారి ఆరోగ్యం యితరత్రా వ్యాపిస్తున్న రోగాలకు సులభంగా గురి అవుతున్నదనీ కార్మిక యాజమాన్య సంబంధాల సామాజిక విషయాల అధ్యయన బృందం సమర్పించిన నివేదికలో తెలియజేయబడింది.

వర్కర్లు యూనియన్లను ఏర్పరచుకోవడం పరిశ్రమకు హానికరమనే దోరణి మేనేజ్‌మెంట్లలో పెరిగిపోతున్నదని ఈ బృందం విచారాన్ని వ్యక్తం చేస్తూ తెలిపింది.

జాతీయ లేబర్‌కమిషన్ ఏర్పాటుచేసిన ఈ బృందం సమర్పించిన నివేదిక నేడు ప్రచురింపబడింది.

కార్మికులు, మేనేజ్‌మెంటులమధ్య ఏర్పడే తగాదాలు పారిశ్రామిక సంఘంలోని అంతర్గత సమస్యలనీ, మేనేజ్‌మెంటు, వర్కర్ల యూనియన్లు తమ మధ్య సంపూర్ణ ప్రశాంతత నెలకొనివున్నదనే భావనను ప్రదర్శిస్తున్నాయనీ, అయితే వారి ప్రయోజనాల్లో వున్న ప్రాముఖ్యతను ఈ సందర్భంగా గుర్తుకోకి తీసుకోవడంలేదని ఈ బృందం అభిప్రాయపడింది.

దేశంలో అధికోత్పత్తి ప్రయోజనాలను ప్రాతిపదికగా తీసుకొని ప్రశాంతతను నెలకొల్పడానికి ఉపయ వర్గాలకూ సమాజకరంగా పుంటుందని ఈ బృందం అభిప్రాయపడింది.

కార్మికులుఅనుభవిస్తున్న అధ్వాన్నపరిస్థితుల దృష్ట్యా వారినుండి అత్యధిక ఎరిని ఆశించలేమనీ, అధికోత్పత్తి సాధించాలన ఎక్కడో కార్మికవాడల్లో ఆరోగ్య సౌకర్యాలపై అదనంగా ఖర్చుచేయాలని ఈబృందం సూచించింది.

కార్మికులకు ఈ సౌకర్యాలు కల్పించాలన్నచో కేంద్రం, రాష్ట్రం, స్థానిక సంస్థలు వరుసగా సంస్థలు చొరవతో ఎనిచేయాలని ఈ బృందం పేర్కొన్నది

కార్మిక సమస్యలపట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న అస్తవ్యస్త విధానం, కార్మికులపట్ల యజమానుల శత్రువైఖరి కార్మిక యూనియన్లకు సరియైన నాయకత్వం లేక పోవడంవల్ల అతి బలహీనంగా తయారైన ట్రేడ్ యూనియన్ ఉద్యమం, కార్మికుల సాంఘిక, ఆర్థిక స్థాయి మున్నగు పరిస్థితులను వివరిస్తూ అధ్యయన బృందం విచారాన్ని వ్యక్తం చేసింది.

చాలాచోట్ల కార్మిక ఉద్యమం, కుల, మత భాషా, రాజకీయ విధేయతల మూలం గా విచ్ఛిన్నమై యున్నదనీ, కార్మిక, యాజమాన్య సమాలోచనా సంఘాలు సరిగా పని చేయడం లేదనీ, ఈ సంయుక్త సమాలోచన సంఘాలను పునః పరిశీలించాలని ఈ బృందం గట్టిగా అభిప్రాయపడింది.

ప్రముఖ కార్మిక సంస్థలను యాజమాన్య, మేనేజ్‌మెంటు ప్రతినిధులకు త్రైపాక్ష సంఘాలైన ఇండియన్ లేబర్ కాన్ఫరెన్సు, కార్మికస్థాయి సంఘాలలో సమాన ప్రాతినిధ్యాన్ని కల్పించేందుకు వానిని పునఃనిర్మించాలని వానిని పునఃనిర్మించే సమయంలో కేంద్ర రాష్ట్రాల సంబంధాల వస్తున్న రాజకీయ మార్పులను గణనలోకి తీసుకోవాలని ఈ బృందం సిఫారసు చేసింది.

వ్యవసాయ కార్మికులు అనైక్యంగాను, అతిదుర్బలంగానూ వున్నారనీ, వీరి యజమానులు అతి తేలికగా వీరిని పనిలోనుండి తొలగించవచ్చుననీ, యజమాని యిష్టప్రకారం వ్యక్తిగతంగా వారు తమ సమస్యలను పరిష్కరించుకుంటారని. ఇటువంటి పరిష్కారాలు కార్మికుని ప్రయోజనాల నష్టం పైననే తుదుదఅయనీ, ఒక వర్గంగా వీరి ఉమ్మడిశక్తి చాలా చిన్నదని ఈ అధ్యయన బృందం వివరించింది.

వరిశ్రమలు అభివృద్ధిచెందటంతో భూమి లేని కార్మికులు సంవత్సరంలో కొంతకాలం వ్యవసాయరంగంలోనూ, మిగిలిన కాలం పరిశ్రమల్లోనూ పనిచేస్తారు.

ఎక్కువ వేతనాన్ని రాబట్టుకునే అవకాశాలు ఫ్యాక్టరీలో ఎనిచేసే కార్మికునికి వున్నాయని వ్యవసాయ కార్మికుడు సాంప్రదాయకంగావస్తున్నరొంగువాటును ప్రవరిస్తాడని అధ్యయన బృందం తెలిపింది.

వ్యవసాయ కార్మికుల దీనస్థితి

వ్యవసాయ కార్మికుల స్థితిగతులను కూడా పరిశీలించిన ఈ బృందం భారత్ లోని గ్రామీణ ప్రాంతాల్లో అతి పెద్దవర్గమైన వీరు సంఘంలో అతి బలహీనంగా వున్నారనీ, వ్యవసాయంలో నిమగ్నమై వున్న వీరు గ్రామీణ ప్రాంతంలోని జనాభాలో 25 నుండి 30 శాతంవరకు ఉన్నారని తెలిపింది.

వ్యవసాయ కార్మికులు అనైక్యంగాను, అతిదుర్బలంగానూ వున్నారనీ, వీరి యజమానులు అతి తేలికగా వీరిని పనిలోనుండి తొలగించవచ్చుననీ, యజమాని యిష్టప్రకారం వ్యక్తిగతంగా వారు తమ సమస్యలను పరిష్కరించుకుంటారని. ఇటువంటి పరిష్కారాలు కార్మికుని ప్రయోజనాల నష్టం పైననే తుదుదఅయనీ, ఒక వర్గంగా వీరి ఉమ్మడిశక్తి చాలా చిన్నదని ఈ అధ్యయన బృందం వివరించింది.

వరిశ్రమలు అభివృద్ధిచెందటంతో భూమి లేని కార్మికులు సంవత్సరంలో కొంతకాలం వ్యవసాయరంగంలోనూ, మిగిలిన కాలం పరిశ్రమల్లోనూ పనిచేస్తారు.

ఎక్కువ వేతనాన్ని రాబట్టుకునే అవకాశాలు ఫ్యాక్టరీలో ఎనిచేసే కార్మికునికి వున్నాయని వ్యవసాయ కార్మికుడు సాంప్రదాయకంగావస్తున్నరొంగువాటును ప్రవరిస్తాడని అధ్యయన బృందం తెలిపింది.

అమ్మ పెట్టదు....

బొంబాయి, జనవరి 12

ఉద్యోగాలు వెతుక్కుంటు భారతదేశం వదలి, పశ్చిమాసియా దేశాలకు చట్ట విరుద్ధంగా వెళ్ళిన 141 మంది కాందిశీకులను, తిరిగి నేడు బ్రిటిష్ విమానం ద్వారా బొంబాయికి తీసుకుని వచ్చారు.

ఈ కాందిశీకులలో ఎక్కువ మంది గుజరాత్, కేరళ రాష్ట్రాలకు చెందిన వారు. వీరు భారతదేశం వదలివెళ్ళి దుబాయి, కువాయిట్, ఇంకా ఇతర పశ్చిమ ఆసియా దేశాలలో ఉద్యోగాలు సంపాదించుకున్నారు.

వీరందరు 20. 30 సంవత్సరాలలోపు వయస్సుగలవారు. వీరు పనుల ద్వారా భారతదేశం వదలి వెళ్ళారు. కాందిశీకులు బొంబాయి విమానాశ్రయం చేరగానే కస్టడీలోకి తీసుకోవటం జరిగిందని అధికారి ఒకరు తెలియజేశారు. చట్ట వ్యతిరేకంగా దేశం వదలి వెళ్ళినందుకు వారిని కోర్టు ముందు ప్రవేశపెట్టటం జరుగుతుందని ఆ అధికారి తెలియచేశారు.

గత సంవత్సరంలో 187 మందిని కాందిశీకులుగా భారతదేశం పంపించింది. అనుమతి లేకుండా విదేశాలకు పోయేందుకు ప్రయత్నించిన 46 మందిని పట్టుకోవటం జరిగింది.

తాజా వార్త

హైదరాబాద్, జనవరి 11

తెలంగాణా రక్షణలను సమర్థవంతంగా అమలుజరపాలని డిమాండ్ చేస్తూ జనవరి 16 నుండి నిరవధిక ఎమ్మెల్యే ప్రారంభించాలని ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థి యూనియన్ నేడు పిలుపిచ్చింది.

రాష్ట్రాల విద్యానిధుల కేటాయింపులలో కోత

విద్యా మంత్రిత్వశాఖ అధ్యయన బృందం సర్వేలో వెల్లడి

హైదరాబాద్, జనవరి 12

వివిధ రాష్ట్రాల సవరించబడిన నాలుగవ ప్రణాళికలో విద్యకు, మొదటి ప్రణాళికలో కేటాయించిన దానికంటే తక్కువగా కేటాయింపటం జరిగింది.

ఈ విషయం విద్యామంత్రిత్వశాఖ అధ్యయన బృందం ఇటీవల జరిపిన సర్వేలో వెల్లడయింది.

ఆంధ్ర, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు మినహా మిగతా రాష్ట్రాలు మొత్తం ప్రణాళికలో విద్యకు కేటాయించిన శాతాన్ని తగ్గించాయి. ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్‌లకు సంబంధించి విద్యకు ఎక్కువ శాతాన్ని కేటాయించటం జరిగింది.

అస్సాం, గుజరాత్, హర్యానా, జమ్మూ, కాశ్మీర్, కేరళ, నాగాలాండ్ రాష్ట్రాలలో విద్య ఎక్కువగా కేటాయింపులు జరిగినప్పటికీ, మొత్తంప్రణాళికయొక్క కేటాయింపులు శాతం తగ్గించటం జరిగింది. మిగిలిన ఇతర రాష్ట్రాలలో కేటాయింపులు, మొత్తంప్రణాళికలో విద్య కేటాయింపులు,. శాతం కూడ తగ్గింది.

సవరించబడిన నాలుగవ ప్రణాళికలో, 8 శాతం మేరకు మాత్రమే విద్యా రంగానికి కేటాయించటం జరిగింది మొదట తయారు చేసిన నాలుగవ ప్రణాళికలో ఈ కేటాయింపులు 9 శాతం మేరకు వున్నాయి. విద్యారంగంలో వెనుకబడివున్న బీహార్, మధ్యప్రదేశ్, మైసూరు, ఒరిస్సా, రాజస్థాన్ రాష్ట్రాలు మరికొన్ని ఇబ్బందులు ఎదుర్కొనటం వలన వస్తుంది.

రాష్ట్రాలు తమ ప్రణాళికలలో వయోజన విద్యకు ప్రాధాన్యతను యివ్వలేదు. వయోజన విద్యకు మొత్తం రు. 19.37 కోట్లు మాత్రమే కేటాయించటం జరిగింది. ప్రాథమిక విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన కేటాయింపులు ప్రాథమిక విద్య కార్య కమాలకు అధిక ప్రాధాన్యత యిచ్చి అమలుజరిపేందుకు సరిపోవు.

ఆర్థిక లోటువలన కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధ్యాయులను నియమించేందుకు వెలయించిన అనహోదా మరను ప్రస్తావిస్తూ 1, 2 తరగతులలో శిక్షణ పొందిన ప్రవేశ పెట్టవలసిందిగా అధ్యయన బృందం సూచించింది. దీనివలన విద్యార్థి - ఉపాధ్యాయుల మధ్య నిష్పత్తిని తగ్గించవచ్చని ఆ బృందం సూచించింది.

రోడ్డు ప్రమాదంలో 14 మంది మృతి

టెహరాన్ సమీపంలో

టెహరాన్, జనవరి 11

ఇరాన్ దేశంలో ఇస్ఫహాన్ - షిరాజ్ రోడ్డుపై అదివేద్ద ఒకటిన్నర లారీలో ఢీకొన్న ఫలితంగా 14 మంది మరణించారు.

ప్రభుత్వరంగ పరిశ్రమల పూర్తిశక్తి వినియోగం

కేంద్రప్రభుత్వంచే నాలుగు అంశాల కార్యక్రమం తయారు

న్యూఢిల్లీ, జనవరి 12

ప్రభుత్వ రంగ పరిశ్రమల శక్తిని పూర్తిగా వినియోగించు కునేందుకు కేంద్రప్రభుత్వం నాలుగు అంశాల కార్యక్రమాన్ని రూపొందించింది.

ఇటీవల కాలంలో వచ్చిన ఆర్థికమాంద్య ధోరణులవలన, ఉత్పత్తులకు డిమాండ్ పరిగా లేకపోవటంవలన ప్రభుత్వరంగ పరిశ్రమల శక్తిని పూర్తిగా వినియోగించుకోలేక పోవటం జరుగుతున్నది. అందుకొరకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని రూపొందించింది.

ప్రభుత్వరంగ పరిశ్రమలు ఈ క్రింది కార్యక్రమాలను అమలుపరచవలసిందిగా ప్రభుత్వం ఆదేశించింది.

— నిరంతరం డిమాండ్ వున్న వస్తువులను, గిరాకి వున్న వస్తువులను ఉత్పత్తి చేయాలి.

—ఆదరణను పెంచుకుని చోట్లనుండి అర్థరాలను సంపాదించటం.

—స్వదేశ అమ్మకాలను పెంచేందుకు ఎగుమతిచేసేందుకు. విక్రయ సంస్థలను పటిష్టవంతం చేయటం.

భోపాల్‌లోని భారీ ఎలక్ట్రికల్ పరికరాల ఫ్యాక్టరీ ఉత్పత్తి చేస్తున్న తక్కువ కోటేకి కల సీటర్లను, స్విచ్ గెర్లను సరయిన డిమాండ్ లేకపోవటంవలన ఫ్యాక్టరీ తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నది. 1971-72 సంవత్సరంలో ఉత్పత్తి కానున్న థర్మల్ విద్యుచ్ఛక్తి యంత్రాలకు కూడ ఇప్పటివరకు సరయిన మార్కెటు లభించలేదు. అందువలన ఈ ఫ్యాక్టరీ ప్రస్తుతం అణు విద్యుత్ ఫ్యాక్టరీ పరికరాలను, ఇంకా ఇతర పరికరాలను ఉత్పత్తి చేస్తుంది.

భారీ ఇంజనీరింగ్ ఫ్యాక్టరీల ఉత్పత్తులను వీలయినంత మేరకు వినియోగించుకోవటానికి గల అవకాశాలను పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వం రెండు కన్సల్టెన్సీలను ఏర్పాటు చేయాలని నిశ్చయించింది.

మొదటికన్సల్టెన్సీ ఉక్కుఫ్యాక్టరీ, గనుల పరికరాల సరఫరా విషయం పరిశీలిస్తుంది. రెండవది విద్యుత్ పరికరాల సరఫరా బాధ్యతను తీసుకుంటుంది.

కోడినిపట్టుకొబారాయి
నాగుబామునుపట్టుకొబ్బాడు
కొండ వ్యక్తులరాజ సమర్పించు కళావాణి మూవీస్ వారి నిర్మాణ
"మద్రాస్ టు హైదరాబాద్"
పిత్రం చూడండి!
నిర్మాతలు
వి.ఎ.రాసు ఎం.ఎ.సి.వి.నారాయణరెడ్డి
దర్శకత్వం
A.భీమసింగ్

త్రి
రిలీజ్ త్వరలో
బాలయ్య సినిమా

విశాలాంధ్ర

1969, జనవరి 13 సోమవారం

ప్రశంసనీయమైన చొరవ

భారత-పాక్ దేశాల మధ్య మిగిలి ఉన్న సమస్యల పరిష్కారానికి సమష్టి యంత్రాంగాన్నొకదాన్ని ఏర్పరచుకుందామంటూ భారత ప్రభుత్వం పాకిస్తాన్‌కు సూచించటం హర్షణీయం.

భారత ఉప ఖండంలో సుస్థిర శాంతికి పునాదులు వేసిన తాష్కెంట్ ఒప్పందం వార్షికోత్సవ సందర్భంగా ఈ సూచన వెలువడటంలో ప్రత్యేక ప్రాముఖ్యం కూడా ఉంది.

మూడేండ్ల క్రితం తాష్కెంట్ ఒప్పందం జరిగింది. సోవియట్ ప్రధాని కొసిగిన్ సమక్షంలో స్వర్గీయ లాల్‌బహదూర్ శాస్త్రి, ఆయూబ్‌ఖానులు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. విభేదాల పరిష్కారానికి బలప్రయోగానికి దిగబోము అనేది ఈ ఒప్పందంలో మొదటి అంశం. అన్ని వివాదాల శాంతియుత పరిష్కారానికి దశలవారీగా కృషిచేస్తామనేది రెండో అంశం.

మొదటి అంశం అమలు జరిగినా, రెండో అంశం మాత్రం అమలు జరగలేదు.

ఒప్పందం అమలుకు భారత ప్రభుత్వం కృషిచేసినంతగా పాకిస్తాన్ ఇంతవరకు శ్రద్ధ కనపరచలేదనే చెప్పాలి

వర్తక వాణిజ్యాల పునరుద్ధరణకు, పౌర విమానయానం, సరిహద్దులలో చెక్ పోస్టుల స్థాపన, టెలి కమ్యూనికేషన్ల ఏర్పాటు మొదలైన అనేకానేక అంశాలపై భారత ప్రభుత్వం పాకిస్తాన్‌కు గత మూడు సంవత్సరాలుగా పదే పదే సూచనలు చేసింది. కాని పాకిస్తాన్ మాత్రం ఈ సూచనల పట్ల ఆశించిన విధంగా ఆసక్తి కనపరచలేదు.

పాకిస్తాన్ అంతటా నే డొక పెద్ద ఆంతరంగిక వెల్లువ ఉప్పొంగుతున్నది. ఒక దశాబ్దంగా అయూబ్‌ఖాన్ నిర్వహిస్తూ వచ్చిన నిరంకుశ పరిపాలనకు, వ్యతిరేకమైనదే ఈ వెల్లువ.

భారత్‌తో సత్సంబంధాల స్థాపన అనే ప్రాతిపదికను పాకిస్తాన్‌లోని ఏఒక్క ప్రతిపక్షపార్టీ తన కార్యక్రమంలో భాగంగా స్వీకరించనిమాట నిజమే. కాగా భారత్‌కు అయూబ్‌ఖాన్ లొంగిపోతున్నాడనే పేరుతో ఏ ఒక్క ప్రతిపక్షపార్టీ కూడా ఆందోళన చేయకపోవటం గమనించదగిన అంశం. పాక్ రాజకీయాలలో ఇదొక మార్పుకు చిహ్నమేమో?

భారత్‌తో శాశ్వత శత్రుత్వం కొనసాగినంతవరకు, తమ ఆంతరంగిక సమస్య ఏఒక్కటీ పరిష్కారం కాదని, ప్రజాస్వామ్య పునరుద్ధరణ జరగదనీ పాక్ ప్రజానీకం ఈనాడు గాకపోతే రేపైనా గుర్తించక తప్పదు, భారత్‌పై విద్వేషాన్ని రెచ్చగొట్టే పాక్ పాలకుల-విధానానికి, ఆంతరంగికంగా వారనుసరిస్తున్న నిరంకుశ నియంతృత్వానికి అవినాభావ సంబంధమున్నది.

ఈ వాస్తవాన్ని గుర్తించటం అంతతేలిక కాదు. అభివృద్ధి నిరోధకులు అటు పాకిస్తాన్‌లోనూ ఇటు భారత్‌లో సైతం ఏవేవో సమస్యలను లేవనెత్తి ఉద్రిక్తత రెచ్చగొడుతుంటారు.

ఐనా, ఈ ఇబ్బందులన్నిటినీ అధిగమించవచ్చు. సోవియట్ ప్రధాని కొసిగిన్ తన సందేశంలో వ్యక్తం చేసినట్లు, ఈ అవరోధాలన్నిటినీ అధిగమించటానికి తాష్కెంట్ ఒప్పందం ఏకైకమార్గం.

తాజావార్తల ప్రకారం సమష్టి యంత్రాంగంపై భారత ప్రభుత్వ ప్రతిపాదనలను పాకిస్తాన్ పూర్తిగా త్రోసిపుచ్చలేదు. కొన్ని ప్రత్యామ్నాయ సూచనలు చేసింది. ఇరాన్ షా మధ్యవర్తిత్వానికి సుముఖత వ్యక్తం చేసింది.

కనుక భారత ప్రభుత్వం ప్రదర్శించిన చొరవ ఫలితంగా, ఉభయదేశాల మధ్య, స్నేహపూరిత చర్చలకు, మార్గం సుకరం కావచ్చునని తోస్తున్నది.

ప్రస్తుతానికి అదే ఒక ముందడుగు.

బహుళ పార్టీల విధానం రద్దుకు పి.ఎస్.పి. సుముఖత

బెంగుళూరు, జనవరి 10

దేశంలో బహుళ పార్టీల స్థానే రెండు లేక మూడు క్రొత్త జాతీయ ప్రజాస్వామిక పార్టీల ఆవిర్భావానికి గాంధీ శతజయంత్యుత్సవాల కాలంలో మార్గదర్శకంగా కాంగ్రెసు ఇతర రాజకీయ పార్టీలు తమ పార్టీలను రద్దు చేసుకొనే పక్షంలో తమ పార్టీ కూడ అందుకు సిద్ధంగా ఉన్నదని పి. యస్. పి పార్లమెంటరీ బోర్డు అధ్యక్షులు శ్రీ హెచ్. వి. కామత్ నేడిక్కడ పత్రికా విలేకరులతో అన్నారు.

మొదట ఈ కార్యక్రమాన్ని కాంగ్రెసు వారు చేబట్టి అమలుజరిపిన పక్షంలో నిజంగా జాతిపిత ఆశయాన్ని నెరవేర్చినవారవుతారని ఆయన చెప్పారు.

వివిధ పార్టీలకు చెందిన ప్రజలు యేదో ఒక పార్టీలోగాని మరొక పార్టీలో గాని విలీనం అయితే ప్రజాస్వామ్యం బాగా పని చేస్తుందని అన్నారు.

ఎన్నికైన సంస్థచే రాష్ట్ర గవర్నర్ల ఎన్నికలను జరపడానికి వీలుగా. గవర్నరు తనంతట తాను శాసనసభ వెలుపలనుంచి మంత్రిమండలిని నామినేట్ చేయడానికి వీలుగా రాజ్యాంగాన్ని సవరించాలనే విషయం పట్ల ఆయన అనుమానాలను వ్యక్తంచేశారు.

శాసనసభలో శ్రీమంతు మెజారిటీతో మంత్రులను తొలగించడానికి, మన్చు వర్తన లేక అవినీతి కార్యకలాపాలలో నిమగ్నమైన మంత్రులను శిక్షించడానికి గవర్నర్‌కు అధికారం మిచ్చేందుకు కూడ సవరించే రాజ్యాంగంలో అవకాశం కల్పించాలని అన్నారు.

మీ హోరులో మధ్యంతర ఎన్నికల అనంతరం పి. యస్. పి., యస్. యస్. పి. లోక్ తాంత్రిక్, కాంగ్రెస్‌లతో కూడిన సంకీర్ణ మిశ్రమ ప్రభుత్వాని ఏర్పాటు చేసుగలిగిన శక్తితో ఉంటుందనే ఆశాభావాన్ని అయన వ్యక్తంచేశారు.

రాజాజీకి సలహా

ఉన్నతమైన భావాలతో కాలం వెళ్ళబుచ్చుకుండా, కాశ్మీర్ సమస్యకు సక్రమమయిన పరిష్కారం కొరకు కేంద్రీకరించడం అవసరమని స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ రాజగోపాలాచారికి శ్రీ కామత్ విజ్ఞప్తి చేశారు.

కాశ్మీర్‌ను 3 అగ్రరాజ్యాలైన బ్రిటన్, అమెరికా, సోవియట్‌ల సమష్టి పర్యవేక్షణ క్రింద పెట్టాలని శ్రీ రాజగోపాలాచారి ఇటీవల చేసిన సూచనపై వ్యాఖ్యానిస్తూ, యిందువల్ల సమస్యలు పరిష్కారం కావడానికి బదులుగా తీవ్రతర మవుతాయని శ్రీ కామత్ అన్నారు.

శ్రీ కామరాజ్ ఎన్నికపై వ్యాఖ్య

శ్రీ కామరాజ్ లోక్‌సభకు ఎన్నికకావడం కాంగ్రెసు సిండికేటుకు విజయమని శ్రీ కామత్ వ్యాఖ్యానించారు.

శ్రీ కామరాజ్ మంత్రివర్గంలోకి చేరాలని వాంఛించితే, ఆయనను మంత్రివర్గం వెలుపల ఉంచడం శ్రీమతి ఇందిరాగాంధీకి ఇబ్బందికరంగా ఉంటుందని అన్నారు.

శ్రీ కామరాజ్ పార్లమెంటుకు రావడం వలన కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డులోనూ, కేంద్ర మంత్రి వర్గంలోనూ తప్పనిసరిగా కొన్ని తారుమారులు జరుగుతాయని ఆయన చెప్పారు.

శ్రీ కామరాజ్ ఉప్పు మంత్రిత్వ శాఖకు సరిపోతారని అన్నారు.

జనవరి 13: అజయ్‌ఘోష్ వర్ధంతి

కాకలు తీరిన భారత విప్లవయోధుడు; కమ్యూనిస్టు పార్టీనేత అజయ్‌ఘోష్

అజయ్ 1909 ఫిబ్రవరి 20న 'మిహిదామ్' అనే గ్రామంలో నివసించే ఒక ప్రముఖ 'ఫిజిషియన్' సచీంద్రనాథ్ ఘోష్ కుటుంబంలో పుట్టాడు. ఆ గ్రామం ఉద్రిక్త ప్రవాహంతో పొర్లే 'అజయ్' నది గట్టున ఉంది. ఆ నది పేరునే అజయ్‌కు పెట్టారు. అనంతరం ఆ కుటుంబం కాన్పూరుకు వచ్చేసింది. అక్కడే, అజయ్ తన బాల్యాన్ని గడిపాడు.

15 ఏండ్లవయస్సు వచ్చేటప్పటికి అజయ్ విప్లవాన్ని గురించి కలలుకన ప్రారంభించాడు. అదే వయసులో అనగా 1923 లో 'అజయ్ కి భగత్‌సింగ్‌తో పరిచయమేర్పడింది. ఆ పరిచయంగా కాన్పూరులోనే ఒక వ్యాయామ కళాశాల ఏర్పడింది అది ఒక వ్యాయామానికే పరిమితం కాలేదు జాతీయ విద్యాలయం. ఆ కళాశాలలోకి అనేకమంది విప్లవవాదులు చేరుబడ్డారు. ఆ సమయంలో 1926 లో అలహాబాద్ యూనివర్సిటీలో రసాయన శాస్త్రాన్ని నభ్యసించడానికి అజయ్ వెళ్ళాడు. ఆ డిగ్రీని తరువాత కొన్ని సంవత్సరాలకు పొందాడు. 1928 లో అతడు మరల భగత్‌సింగ్‌ను కలసికొన్నాడు. భగత్‌సింగ్ అప్పుడు హిందూస్థాన్ సోషలిస్టు రిపబ్లికన్ అసోసియేషన్‌కు నాయకుడు, ఈ అసోసియేషన్ రహస్యంగా పని చేస్తోంది. భారత దేశాన్ని సోషలిస్టుదేశంగా మార్చడం దీనిఉద్దేశం. ఆ ఉద్దేశాన్ని వ్యక్తిగత హింసాత్మక చర్య ద్వారా నెరవేర్చాలని వారి సంకల్పం.

లాహోర్ కుట్రకేసు

1929 లో ప్రభుత్వం లాహోర్ కుట్ర కేసులో భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్, తదితరులను ఇరికించారు. వారితోపాటు అజయ్‌గూడా ఉన్నాడు. కేంద్రఅసెంబ్లీలో బాంబును వేసినందుకు భగత్‌సింగ్‌పై పెట్టబడిన కేసు ఇది.

1930 అక్టోబరులో ఈకేసుతీర్పుచెప్పబడింది. భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్‌లకు ఉరిశిక్ష విధించారు. మిగిలినవాళ్ళకు దీర్ఘకాలిక కఠిన శిక్షలను విధించారు. అజయ్‌ఘోష్ విడుదల చేయబడ్డాడు.

జైలునుండి విడుదలకాగానే అజయ్ కాన్పూరు వచ్చి తనకృషిని ప్రేడ్‌యూనియన్లపైకి, గ్రంథాధ్యయనంపైకి మళ్ళించాడు. అనేక గ్రంథాలు చదివాడు. ఈ కాలంలోనే అతడికి క్రొత్తస్నేహితునితో పరిచయమేర్పడింది. అతడే కామ్రేడ్ సర్దేశాయ్. అజయ్‌కు పరిచయమైన మొదటి కమ్యూనిస్టు అతనే. ప్రజాఉద్యమమొకటే సాయుధ ఉద్యమానికి దారితీయగలదని సర్దేశాయ్‌వల్లనే తెలిసికొన్నాడు. అతడు మరల అరెస్టు కాబడి సర్దేశాయితోకొన్నివారాలుఒకేజైలులోఉండటం తటస్థించింది. ఆయనతో సాగించినసంభాషణ వల్ల మార్క్సిస్టు సారస్వతాన్ని గాఢంగా అధ్యయనం చేయడంవల్ల అజయ్ ఒక నిబద్ధమైన కమ్యూనిస్టుగా మారిపోయాడు. విప్లవ స్ఫూర్తినుండి విప్లవ మార్క్సిస్టుగా ఎదిగితి చెందాడు. ఇక ఆయన జీవితశేషమంతా మార్క్సిస్టు, లెనిన్‌ల మహోన్నత భావాలతో అంకితం కాబడింది. 1933 లో జైలునుండి అయన విడుదలైనానే కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి సభ్యునిగా ఎన్నుకోబడ్డాడు 1936లో దాని పొలిట్ బ్యూరో సభ్యుడైయ్యాడు.

రహస్య జీవితం

1934 జూలైలో కమ్యూనిస్టుపార్టీ నిషేధించబడ్డప్పుడు దాని నాయకులు తీవ్రమైన అగ్నిపరీక్షలను గురికాబడ్డారు. కఠినతరమైన రహస్య కార్యక్రమాన్ని, నిర్మాణాన్ని చేపట్టవలసి వచ్చింది అట్టి సమయంలో అజయ్‌ఘోష్ ఆ రహస్యపద్ధతులను అత్యంత క్రమశిక్షణతో నిర్వహించడంలో సఫలుడయ్యాడు. ఆయన ఒక పోలీసు ఆఫీసర్ నుండి తప్పించుకొన్న ఉదంతాన్నొక్కటి పేర్కొంటే మనం ఆశ్చర్యపోతాం. పార్టీ కేంద్రం ఒకసారి బీకానూర్‌లో అరెస్టుచేయబడ్డ ఒక కమ్యూనిస్టును తప్పించే కార్యక్రమాన్ని ఆయనకు అప్పగించింది. దాని నతడు అతి చాకచక్యంగా నిర్వహించాడు. వాళ్ళిద్దరూ పెద్దక్రమ లేకుండా రైలెక్కారు. అజయ్ ప్రభుత్వాధికారిగాను, తప్పించబడ్డ కామ్రేడ్ సర్వెంటుగాను వ్యవహరించాడు. హైదరాబాదునుంచి ఒక పోలీసు అధికారి వారినిఒకకంట కనిపెడ్తూనే వస్తున్నాడు. అతడితో అజయ్ తాను ఒక ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్నని పరిచయం చేసికొని అవందల అత్మ విశ్వాసంతో అతన్నుండి తప్పించుకోగలిగాడు.

1938లో "నేషనల్ ఫ్రంట్" అను వార పత్రిక ప్రారంభమైంది అజయ్ దాని సంపాదక వర్గ సభ్యుడైయ్యాడు. అందులో అయన వ్యాసాలు మార్క్సిస్ట్, లెనినిస్ట్ భావాల ప్రచార సాధనాలుగా ప్రసిద్ధిచెందాయ్.

రెండవ ప్రపంచ యుద్ధకాలంలో మరల కమ్యూనిస్టుపార్టీ రహస్యానికి తరలబడింది. అనేక మాసాలకాలం పార్టీ కఠోరమైన రహస్య కృషిని సాగించవలసి వచ్చింది. అజయ్ పూర్వపు తన అవిరామ శక్తి సంతటిని పార్టీకోసం వినియోగించాడు. నిరంతరం గ్రంథాధ్యయన చేస్తూనే పార్టీ కార్యక్రమాన్ని నడిపేడు.

పార్టీ బాధ్యతలపై ఉత్తరప్రదేశ్‌కు పంపబడ్డాడు. 1940 లో బ్రిటిష్ సామ్రాజ్యవాదులు ఆయన్ని అరెస్టుచేసి 'ధియూరాక్యాంపు' జైలుకు పంపించారు. అక్కడ రాజకీయ ఖైదీలపట్ల ప్రభుత్వం చూపిన నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా నిరాహారవ్రతాన్ని నడిపేడు. ఇక్కడ వ్రతాందోళనలఫలితంగా 1942 లో బ్రిటిష్‌వాళ్ళు ఆయన్ని విడుదల చేశారు. దీర్ఘకాల జైలుజీవిత మూలంగా ఆయన ఆరోగ్యం దెబ్బతింది. ఆయనకు క్షయ వ్యాధినంక్రమించినట్లు మిత్రులకు తెలిసింది వైద్యం చేయించుకోమని ఆయన్ని ఒత్తిడి చేశారు. కొంతకాలం మదనపల్లి శానిటోరియంలో వైద్యంచేయించుకొన్నాక డాక్టర్లు చెబుతున్నా వినక మరల పార్టీ కార్యక్రమాన్ని చేపట్టాడు. పంజాబ్ రాష్ట్ర బాధ్యత స్వీకరించాడు.

వివాహం

పంజాబ్‌లోని వివిధ గ్రూపులుగా ఉన్న పార్టీని ఏకీకృతం చేశాడు. ఈయన పంజాబ్‌లో ఉన్నప్పుడే అయన వ్యక్తిగత జీవితంలో సంతోషకరమైన సంఘటన జరిగింది. మహిళా ఉద్యమానికి బొంకురాలైన కమ్యూనిస్టుకార్యకర్త "బిట్టోరాయ్"ని వివాహం చేసికొన్నాడు. నిత్యం రాజకీయాల్లో తిరిగే అజయ్‌తో దాంపత్య జీవిత సుఖాన్ని పూర్తిగాపొందలేననేసంగతి బిట్టోకు తెలుసు.

అయన మనోనైజానికి వ్యతిరేకం పార్టీలో అతివాద పెడదారులను సరిదిద్ది ఐక్యతను నాశనంచేయకుండ మరల పోరాటంలోకి దిగాడు కామ్రేడ్స్ డాంగే, ఘాటేలతో కలసి భారత దేశంలోని వర్గశక్తుల స్వభావ స్వరూపాలపై మార్క్సిస్టు దృక్పథాన్ని వ్యక్తం చేస్తూ రాజకీయ థీసిస్‌ను తయారుచేశాడు

1951 అక్టోబరులో 'అజయ్' భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడ్డాడు. ఈ పదవిని తన జీవితాంతంవరకూ నిర్వహించాడు. ఈ కాలంలో అయన అమూల్యమైన రచనలు సాగించాడు. "ప్రజాతంత్ర ప్రభుత్వంకోసం ఐక్యప్రజాతంత్ర సంఘటనకోసం జరిగే పోరాటంలో భారత కమ్యూనిస్టు పాత్ర "(1951)." మన కొన్ని ప్రధాన బలహీనతలు" (1952), "భారత కమ్యూనిస్టుపార్టీ తక్షణ కర్తవ్యాలు" 1954) "జాతీయ సమితి నిర్ణయాలపై" (1955)వీటన్నింటితో దేశంలో దేశభక్తియుత శక్తుల ఐక్యత నొక్కి చెప్పబడింది.

పార్టీ ప్రధాన కార్యదర్శి

అజయ్ తాను పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మరుక్షణంనుంచే పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేయడంకోసం పార్టీసభ్యుల సిద్ధాంత పరిజ్ఞానాన్ని పెంపొందించడంకోసం అధిక ప్రాధాన్యాన్నిస్తూ కృషి చేయసాగాడు.

1958 లో అమృతసర్‌లో జరిగిన పార్టీ ప్రత్యేక మహాసభ ఈ పాత్రను నిర్వహించినది. అది పార్టీ నిబంధనావళిని ఆమోదించటలో చాలాగొప్ప కర్తవ్యాన్ని నిర్వర్తించింది. ఆ మహాసభలో గావించిన నిర్మాణ మార్పులు పార్టీలోని ప్రజాస్వామ్యాన్ని బలపరచటకు పార్టీశాఖలను విస్తరించేయటకు పార్టీని ప్రజాపార్టీగా రూపొందించటకు క్రియాశీలమైన కార్మికవర్గ శక్తిగా తయారగుటకు అజయ్ ప్రముఖపాత్ర వహించాడు.

అజయ్ 1957 లోను 1960 లోను మాస్కోలో జరిగిన సోదర కమ్యూనిస్టుపార్టీల సమావేశాల్లో పాల్గొన్నాడు. 20 వ, 21 వ 22 వ సోవియటు కమ్యూనిస్టుపార్టీ మహాసభలలో పాల్గొన్న భారత కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధివర్గాలకు నాయకత్వం వహించాడు.

స్నేహితులనుండి అజయ్ తన హృదయాన్ని పరిపూర్ణంగా విప్పుతాడు. ఆయనగూర్చి తెలిసిన ప్రతీ స్నేహితుడు అతడు సంతాపకరమైన చాతుర్యంగల గొప్ప వ్యక్తని భావిస్తాడు. అతడు గొప్ప పుస్తక ప్రియుడు. ఆయన భార్యే అన్నట్టు "అతడి: పుస్తక దాహం మెండు."

భారతదేశంలో 1962 వ సంవత్సరం పెద్ద రాజకీయ సంక్షోభాలను గొనితెచ్చింది. 1962 లోనే మూడవపంచవర్షప్రణాళికలు జరిగాయి. అభివృద్ధి నిరోధకవర్గాలు బలిగెంచి బయట పడ్డాయి. మితవాద పక్షమైన స్వతంత్ర పార్టీ తన కమ్యూనిస్టు వ్యతిరేక విషాన్ని కక్కసాగింది. కమ్యూనిస్టుపార్టీ ఎడల గుడ్డిద్వేషంతో దేశంలోని అభివృద్ధినిరోధక గ్రూపులు, మదాలు అన్నీ ఏకం కాసాగాయి. బూర్జువావర్గం భూస్వాములు ఓట్లు కోసమై తమ సర్వశక్తుల్ని ఒడ్డి ధనం సంచుల్ని వెగ్గోయసాగారు.

ఈ క్లిష్ట పరిస్థితుల్లో తన ఆరోగ్యం క్షీణదశలో ఉన్నప్పటికి, డాక్టర్లు కదల వీల్లేదని హెచ్చరించినప్పటికి. అజయ్‌ఘోష్ నిరంతర కార్యక్రమాలలో నిమగ్నుడైనాడు.

మృతి

ఒక బహిరంగ సభానంతరం అనారోగ్యంగా ఉన్న ఒక స్నేహితుని చూడ్డానికి వెళ్ళి అతన్ని ఉత్సాహపరచడానికి చలోక్తులాడాడు. అతనితో బీహార్ పార్టీని పటిష్టం చేసే పద్ధతుల గురించి ముచ్చటించాడు. తరువాత మూడురోజులకు ఒక అర్ధరాత్రి మంచంపై పడిపోయాడు. అతని మిత్రులు అయన్ని వెంటనే ఢిల్లీలోని హాస్పటల్‌కి తీసికెళ్ళారు. 1962 జనవరి 13 మధ్యాహ్నం గం॥ 3.30 లకు అయన శాశ్వతంగా కన్నుమూశాడు. భారత ప్రజల స్వేచ్ఛా సౌభ్యాలకోసం జీవితాంతం కృషి గావించిన గొప్ప బోధకుని జీవిత మంతమైపోయింది. కార్మికవర్గం ఒక మహానాయకుని పోగొట్టుకొంది.

మరణానంతరయాపకల్లా ఢిల్లీలోని కమ్యూనిస్టుపార్టీ పార్లమెంటరీ ఆఫీసుకు అన్ని దారులగుండా తండోపతండాలుగా పారిశ్రామిక కార్మికులు, ఆఫీసు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఏల్లెపట్టుల నుండి వచ్చిన రైతాంగం చేరుకోసాగింది.

మధ్యాహ్నం రెండు గంటలకు యమునా నదీ తీరాన అజయ్ మృతదేహానికి దహన క్రియలు జరిగాయి.

ఆ శ్మశానవాటికనుండి భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి ప్రజలకొక సందేశాన్నిచ్చింది:

"కమ్యూనిస్టుపార్టీ పూర్వపీఠీనంతనష్టాన్ని పొందింది. అయన దివ్య జీవితాన్ని స్మరించుకొని దాని ఆదర్శంతో మనమంతా దృఢంగా ఐక్యమై నూతనోత్సాహంతో అజయ్ దేని కోసం తన మహోన్నత జీవితాన్ని త్యాగం చేశాడో ఆ ప్రజాద్యేయమైన కమ్యూనిస్టు సమాజ నిర్మాణానికి కృషిచేద్దాం"

కొన్ని దశాబ్దాలు అగ్రశ్రేణి పార్టీ క్రియాశీలక శక్తులతోపాటు నడిచిన శ్రీ అజయ్ గుణనీయమైన పాత్ర భారత కమ్యూనిస్టులకే గాక దేశదేశాల కార్మికులందరికి మరువరాని చరిత్ర.

అజయ్‌ఘోష్ స్మారక నిధికి విరాళాలివ్వండి!

కామ్రేడ్ అజయ్‌ఘోష్ పేరిట ఢిల్లీలో భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యాలయ భవనం నిర్మింపబడుతూంది. ఈ నిధికి పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, ఇతరులు తమ విరాళాలను పంపగోరుతున్నాం.

ఎస్. వి. ఘాటే,
కమ్యూనిస్టుపార్టీ ఆఫ్ ఇండియా,
7/4 అసఫ్‌అలీ రోడ్డు,
న్యూఢిల్లీ.

శ్రీ పడాల

రైల్వే వాగన్లకు విదేశాల్లో గిరాకీ

న్యూఢిల్లీ, జనవరి 12

సోషలిస్టు దేశాలైన సోవియట్, హంగరీ, పోలెండుల నుంచి భారతీయ రైల్వే వాగన్లకు పెద్దయెత్తున ఆర్డర్లు వస్తున్నాయి.

బర్మా, సింహళంల నుంచి కూడా భారతీయ రైల్వే వాగన్లకు ఆర్డర్లు వచ్చాయి.

విదేశాలలో భారతీయ రైల్వే వాగన్లు, కోచీలకు డిమాండ్ బాగా ఉన్నది.

రు. 8 కోట్ల విలువగల భారత టాంకు వాగన్లకు, హాపర్ కార్లకు ఆర్డరు చేసిన దక్షిణ కొరియా, భారతదేశంలో తయారైన రైల్వే కోచీలను వట్ట ఉత్పుకతను చూపిస్తున్నది, దక్షిణ కొరియాలోని రైల్వేలను విద్యుద్దీకరణ చేయడానికి భారత సహాయాన్ని అర్థిస్తున్నారు. ఇటీవల భారత దేశంలో పర్యటించిన దక్షిణ కొరియా బృందం పై విషయమై రైల్వే మంత్రిత్వ శాఖతో చర్చలు జరిపింది. ఆ బృందం ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీని కూడ సందర్శించింది.

హంగరీనుంచి 500 వాగన్లకు, తూర్పు ఆఫ్రికా నుంచి 247 వాగన్లకు ఆర్డర్లు వచ్చాయి. త్వరలో హంగరీనుంచి మరొక 2 వేల వాగన్లకు ఆర్డరు రావచ్చునని భావిస్తున్నారు.

సింహళంనుంచి 40 టాంక్ వాగన్లకు, బర్మానుంచి మరొక 14 టాంకు వాగన్లకు ఆర్డర్లు వచ్చాయి.

పోలెండు నుంచి 500 వ్యాగన్లకు ఆర్డరు రానున్నది.

సోవియట్ నుంచి భారత్ వాగన్లకు పెద్ద ఆర్డరు రానున్నదని భావిస్తున్నామని రైల్వే మంత్రి శ్రీ యం. పునాచా తెలిపారు.

అమృతసర్, గోల్డెన్ రాక్, కంచిరావర రైల్వే వర్క్‌షాపులలో ఒకేరకమైన 16 వాగన్లు తయారవుతున్నాయి. వీటిని సోవియట్ యూనియన్‌లో 3 మాసాలపాటు ప్రాయోగిక పద్ధతిపై నడిపేందుకు ఈ యేడాది అంతానికి సిద్ధంగా ఉంటాయి. మొట్టమొదట 2 వేల వాగన్లకు సోవియట్ ఆర్డరు చేస్తుంది.

వాగన్ల ధరపై ఇటీవల సోవియట్‌లో పర్యటించిన భారతీయ బృందం ఒక ఒప్పందానికి వచ్చినట్లు తెలుస్తున్నది.

సోవియట్ నుంచి పెద్ద యెత్తున ఆర్డర్లు వస్తాయని తనకు విశ్వాసమున్నదని. ఆ ఆర్డర్లను నెరవేర్చడంలో ప్రత్యేకించి యిబ్బందేమీ ఉండదని శ్రీ పునాచా తెలిపారు.

యుగోస్లావియా ట్రాక్టర్లకు ఆర్డరు

యుగోస్లావియా నుంచి 4.5 మిలియన్ డాలర్ల ట్రాక్టర్ల కొనుగోలుకు భారతదేశం ఆర్డరు చేసిందని యుగోస్లావియా వార్తా సంస్థ టాన్‌జుగ్ విన్న తెలిపింది.

ఈ యేడాది అంతానికి ట్రాక్టర్లను విడుదల చేయనున్నారు.

స్వీడన్ గుర్తింపుకు ఉత్తర వియత్నాం ఆమోదం

టోక్యో, జనవరి 12

ఉత్తర వియత్నాం, స్వీడన్‌ల మధ్య రాయభార సంబంధాలు నెలకొల్పుకోవాలని స్వీడన్ చేసిన ప్రతిపాదనను ఉత్తర వియత్నామ్ అమోదించినట్లు ఉత్తర వియత్నామ్ వార్తాసంస్థ నేడు తెలియ జేసింది.

ఉభయదేశాల విదేశాంగమంత్రుల మధ్య వత్తాలు మార్పిడి చేసుకున్నట్లు హనోయి అధికార వార్తాసంస్థ బయట పెట్టింది.

పశ్చిమాసియాపై

సోవియట్ ప్రతిపాదనల పరిశీలన

ఉథాంట్ ధృవీకరణ

ఐ. ఎ. న., జనవరి 12

పశ్చిమాసియా సమస్యను పరిష్కరించడానికి సోవియట్ చేసిన ప్రతిపాదన ప్రాతిపదికపై ప్రస్తుతం సంప్రదింపులు జరుగుతున్నట్లు ఐ. రా. స. ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నేడు ధృవీకరించారు.

అవి ద్విపక్ష సంప్రదింపులని చెప్పారు. ఈ సంప్రదింపుల ఫలితాలను గురించి తాను ఆశాభావంగా వున్నానా లేదా అన్న ప్రశ్నకు ఆయన సమాధానం చెప్పడానికి తిరస్కరించారు.

ఈ వారంలో ఉథాంట్ బరాస లోని సోవియట్ ప్రతినిధి జాకబ్ మాలిక్‌తో మూడుసార్లు చర్చలు జరిపారు.

భారత్ - పాకిస్తాన్ విభేదాలు

ఇరాన్ మధ్యవర్తిత్వానికి పాక్ హర్షం

ఇస్లామాబాద్, జనవరి 11

భారతదేశంతో పాకిస్తాన్‌కుగల విభేదాల పరిష్కారానికి మధ్యవర్తిత్వం నెరపడానికి ఇరాన్ సుముఖత తెలుపడం పట్ల పాకిస్తాన్ నేడు హర్షం వెలిబుచ్చింది.

"రెండు దేశాలమధ్య అపరిష్కృతంగా వున్న సకల సమస్యలకు శాంతియుతమైన, న్యాయసమ్మతమైన పరిష్కారానికి ఉద్దేశింపబడే ఏ ప్రయత్నంలోనైనా సహకరించడానికి తన అంగీకారాన్ని పాకిస్తాన్ ప్రభుత్వం పునరుద్ఘాటిస్తున్నది" అని విదేశాంగ కార్యాలయ ప్రతినిధి చెప్పారు.

మైక్రోవేవ్ ప్రసార సౌకర్యాల విస్తరణ

న్యూఢిల్లీ, జనవరి 11

ఇప్పటికే దేశంలోవున్న మైక్రో వేవ్ వార్తాప్రసార మార్గాన్ని ప్రస్తుత సంవత్సరంలో మరో 900 కిలోమీటర్ల మేరకు పెంచుతారు.

రాష్ట్రాల వార్షిక ప్రణాళికలకు రు.621కోట్లు కేంద్రసహాయం

ఫిబ్రవరి 28 న సమర్పించనున్న కేంద్ర బడ్జెట్‌లో సూచన

న్యూఢిల్లీ, జనవరి 12

రాష్ట్రాలకు వచ్చే వార్షిక ప్రణాళికలకు రు. 621 కోట్లు కేంద్రసహాయం లభించవచ్చునని ఫిబ్రవరి 28న పార్లమెంటుకు ఉప ప్రధాని శ్రీ మురార్జీ సమర్పించనున్న బడ్జెటు అంచనాలో ఉన్నట్లు తెలుస్తున్నది.

1969-70 సంవత్సర కేంద్ర బడ్జెటును ఫిబ్రవరి 28 వ తేదీన పార్లమెంటుకు ఉప ప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ సమర్పిస్తారని యిక్కడ లభ్యమైన సమాచారం తెలుపుతున్నది.

ఆర్థిక రంగంలో ఇటీవల సాధించిన లాభాలను సంఘటిత పరచడం ఈ బడ్జెటులో ప్రధానంగా ఉంటుంది.

1968-69 బడ్జెటును రు. 290 లక్షలతో ప్రవేశపెట్టినప్పటికీ, 1969-70 బడ్జెటులో లోటు సాధ్యమైనంత తక్కువగా ఉంటుందని ఊహిస్తున్నారు.

ప్రస్తుత యేడాది బడ్జెటు విధానాలవల్ల ఉపప్రధాని తన సంతృప్తిని వ్యక్తపరచవచ్చును.

చతుర్థ ప్రణాళిక మొదటి యేడాదిలో పెద్ద యెత్తున పనుల సేకరణ ఉండక పోవచ్చునని తెలుస్తున్నది.

బడ్జెట్‌లోటు గత బడ్జెట్‌లోకన్నా తక్కువగా ఉంటుందని ఊహిస్తున్నప్పటికీ, ఆ లోటు ఎంత వుంటుందో స్పష్టంగా తెలియరాలేదు.

ఆహారధాన్యాల నిల్వలకు దన్ను కేటాయింపులో బాగా కోతవిధిస్తున్న దృష్ట్యా

(మిగతా 4 వ పేజీలో)

ఈజిప్టు విద్యార్థుల సమ్మె విరమణ

రెండు నెలల అనంతరం

కైరో, జనవరి 11

సంయుక్త అరబ్ రిపబ్లిక్‌లో సవరించిన మాసంలో జరిగిన అల్లర్ల సందర్భంగా సమ్మె ప్రారంభించిన విద్యార్థులు రెండు నెలల తర్వాత మరల నేడు విశ్వవిద్యాలయాలకు హాజరయ్యారు.

నాసర్ హెచ్చరికను పురస్కరించుకుని 1,50 000 మంది విశ్వవిద్యాలయ విద్యార్థులు విద్యాలయాలకు హాజరయారు.

వ్యవసాయ ఆదాయపు పన్ను విధింపు

శ్రీ బ్రహ్మానందరెడ్డితిరస్కృతి

హైదరాబాద్, జనవరి 11

వ్యవసాయ ఆదాయపుపన్ను విధింపు సూచనను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డినేడు గట్టిగా వ్

శిష్ట వ్యావహారిక భాషలో పాఠ్యగ్రంథాలు: రాష్ట్ర విద్యా మహాసభ సూచన

[విశాలాంధ్ర విలేకరి]

ఏలూరు, జనవరి 11

విశ్వవిద్యాలయాల సెనెట్‌లోను, ఎకనామిక్ కౌన్సిల్‌లోను విద్యార్థులు సభ్యులుగా వుండే అవకాశం కల్పించాలని, ఎడిటింగ్ విధానం కేవలం విద్యార్థి ఛాత్రకత్వాన్ని పరీక్షించే విధంగా గాక విద్యార్థి విద్యాధికారాన్ని పరీక్షించే విధంగా వుండాలని పాఠ్యగ్రంథాల ప్రచురణ శిష్ట వ్యావహారిక భాషలో జరగాలని, రాష్ట్ర విద్యా మహాసభలో జరిగిన గోష్ఠులలో అభిప్రాయం వ్యక్తమైంది.

నిన్న ఇక్కడ ప్రారంభమైన రాష్ట్ర విద్యామహాసభలు నేటితో ముగిశాయి. నేడు వలు అంశాలపై గోష్ఠులు జరిగాయి. ప్రత్యేక అంశాలపై జరిగిన గోష్ఠులలో విద్యార్థి ప్రతినిధులు కనబరిచిన శ్రద్ధ పలువురిని ఆకర్షించింది.

వలు కళాశాలలో ఉద్యోగ నియామకాల్లో కులం, మత స్వార్థపర తత్వాలు ప్రబలడం వల్ల ఆందోళనను విద్యార్థి ప్రతినిధులు వ్యక్తంచేశారు. వాటిని అరికట్టాలనికోరారు.

జె. పెద్దిరాజు, స్టాలిన్‌బాబు, కుమారి మనోరమ, డి. వి వి. ఎస్ వర్మ తదితర విద్యార్థి ప్రతినిధులు మాట్లాడారు.

ఆంధ్ర యూనివర్సిటీ ఆఫీసు విద్యార్థుల పాలిట పద్మవ్యూహంగా వుందని శ్రీ వర్మ విమర్శించారు.

వివిధ అంశాలపై జరిగిన గోష్ఠులలో ఈ క్రింది తీర్మానాలు ఆమోదింపబడినవి.

జూనియర్ కళాశాలలు: పాఠ్య ప్రణాళిక

మల్టీపర్పస్, హయ్యర్ సెకండరీ పాఠశాలన్నింటినీ జూనియర్ కళాశాలలుగా మార్చాలని, ఆ పాఠశాలల్లోని అర్హులైన ఉపాధ్యాయులను జూనియర్ కళాశాలల్లో ప్రిన్సిపాల్స్‌గాను, లెక్చరర్‌లుగాను నియమించాలని కోరడం జరిగింది.

పాఠ్య ప్రణాళిక తయారీలో అధిక భారాన్ని మోపకుండా పాత ఇంటర్మీడియట్ సిలబస్‌నే మార్చి ఉపయోగించాలని సూచింపబడింది.

పాఠ్యగ్రంథాల జాతీయకరణలో అనుభవజ్ఞులైన విద్యావేత్తల సహాయం తీసుకొని వాటిని రూపొందించాలి.

ఇంటర్మీడియట్‌బోర్డులో విద్యాసంస్థల నుండి ఎన్నికైన ప్రతినిధులకు, విద్యార్థులకు స్థానం కల్పించాలి. షిఫ్టు పద్ధతి విద్యా విధానానికి అవరోధం కలిగిస్తున్నది కాబట్టి దానిని తొలగించాలని కోరడం జరిగింది.

తెలుగు బోధనా భాష

పాఠ్యగ్రంథాలు శిష్ట వ్యావహారిక భాషలో వుండాలని, వ్యావహారికంలో సరైన పదజాలం లభ్యంకాని పక్షంలోనే ఆంగ్లీయ పదాలను ఉపయోగించాలని యీ విషయమై జరిగిన గోష్ఠిలో అభిప్రాయపడ్డారు. పాఠ్యగ్రంథాలు స్వతంత్ర రచనలుగా వుండాలని. రివిజన్సు గ్రంథాలు అనుమతింపబడాలని, గ్రంథ ప్రచురణను కేవలం అకాడమీ అధీనంలోనే వదలక, ప్రైవేటు ప్రచురణ కర్తల గ్రంథాలలోకూడా మంచి వాటిని తీసుకోవచ్చునని తెలియజేయబడింది.

మాండలిక, ప్రాంతీయ పదజాలంలో ఏదో ఒక దానిని మాత్రమే ప్రామాణికంగా నిర్ణయించాలని. అనువాద పద్ధతులలో పరిశీలనను ప్రోత్సహించే విధంగా అకాడమీవారు ఒక పత్రికను ప్రచురించాలని కోరారు. పదజాలం ఎంపికకో కాల్పక్రమేణా వచ్చే మార్పులను అంగీకరించాలని కోరారు.

ఇంగ్లీషులో బోధన

విద్యాబోధన అన్నిస్థాయిలలోను ఇంగ్లీషు మధ్యాంశంగానాక కేవలం ఒక భాషగా మాత్రమే బోధింపబడాలని ఈ విషయమై జరిగిన గోష్ఠిలో అభిప్రాయం వ్యక్తమైంది

వ్యాకరణ బోధనలో సాంప్రదాయపద్ధతిని, స్ట్రక్చరల్ పద్ధతిని మేళవించాలని కోరారు.

రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాలలోను రెండేళ్ళ ఇంటర్మీడియట్ కోర్సు మూడేళ్ళ డిగ్రీకోర్సులకు సమానమైన ప్రణాళికలను రూపొందించాలని కోరారు.

పరీక్షా విధానం

సెప్టెంబరు పరీక్షల పద్ధతి రద్దుకావాలని ప్రస్తుతం కేవలం విద్యార్థి జ్ఞాన శక్తిని పరీక్షించే విధంగావున్న పరీక్ష విధానాన్ని, విద్యార్థుల జ్ఞానాన్ని పరీక్షించే విధంగా మార్పు చేయాలని సూచించారు. వ్రాత పరీక్షలతోపాటు మౌఖిక పరీక్షలుకూడా వుండాలని కోరారు. పరీక్షా పత్రాలను బోధకులు మాత్రమే దిద్దాలని. మార్కుల రివల్యూషన్‌ను కోరే హక్కు విద్యార్థికి వుండాలని కోరడం జరిగింది.

విద్యార్థి సమస్యలు

విశ్వవిద్యాలయాల సెనెట్‌లోను, ఎకనామిక్ కౌన్సిల్‌లోను విద్యార్థి ప్రతినిధులకు ప్రాతినిధ్యం వుండాలని ప్రతి అనుబంధ కళాశాలలోని ప్రిన్సిపాల్, లెక్చరర్స్‌సలహాదారుగా స్వతంత్ర ప్రతిపత్తిగల విద్యార్థి సంఘాలు వుండాలని వీటిద్వారా సమస్యల పరిష్కారానికి పూనుకోవాలని తీర్మానించారు.

విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ కార్యాలయంలో పాత సంబంధాల విధానం వుంది ఎక్కువగా విద్యార్థులలో సహకరించాలని, పరీక్షాపత్రం మార్కులను తిరిగి లెక్కించడ (రీవాల్యుయేషన్) దమేనాక, తిరిగి దిద్దించే పద్ధతి లవాలని కోరారు. పోస్టు గ్రాడ్యుయేట్ పరీక్షలలో నిష్పాక్షికంగా వుండటానికి మూడవ వారిచేత పరీక్షా పత్రాలను దిద్దించాలని, విరాళాలు తీసుకోని సీట్లు యిచ్చే వృత్తి కళాశాలలు గ్రాంట్లు మంజూరు చేయాలని తెలిపారు. ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో ఫీజులు ఒకేవిధంగా వుండాలని సూచించారు. డిపైన్ పద్ధతిని రద్దుచేయాలని కోరారు.

ప్రమోషన్, ఎన్.సి.సి. తదితరపాఠ్యాంశాలపై కూడా గోష్ఠి జరిగింది.

మహాసభలో విద్యార్థులపాత్ర

ఆంధ్ర ప్రదేశ్‌లో ఈ విధమైన విద్యా మహాసభలు జరగడం ఇదే ప్రథమం. రెండు రోజుల కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఎద్దలకన్నా. విద్యార్థి ప్రతినిధులు చూపిన పరిపక్వత, శ్రద్ధ పలువురిని ఆకర్షించింది. విద్యార్థులు మమిటగా వచ్చల్లో పాల్గొని తమ అభిప్రాయాలను స్పష్టీకరించారు.

విద్యాశాఖ సహాయ కార్యదర్శి శ్రీ ఎం ఆర్ రాజగోపాల్, శాసనమండలి సభ్యుని శ్రీ బి.ఎస్. సుబ్రహ్మణ్యంలు నేరుగోష్ఠులను పర్యవేక్షించారు.

ఆహ్వానసంఘ కార్యదర్శి శ్రీ దక్షిణామూర్తి వందన సమర్పణతో మహాసభలు ముగిశాయి.

జాతీయ భాషగా సంస్కృతం

ప్రాచ్యభాషా మహాసభలో శ్రీ అనంతశయనం సూచన

గుంటూరు, జనవరి 10

ఆంధ్రప్రదేశ్ ప్రాచ్యభాషా పండితుల మహాసభ యీ ఉదయం ఏకాదండయ్య హాలులో ప్రారంభమైంది. ఉదయం సభలకు శ్రీ అనంతశయనం అయ్యంగార్ అధ్యక్షత వహిస్తూ సంస్కృత భాష లేకపోతే భారతీయ సంస్కృతి మిగిలదనీ, విదేశాల్లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించే వారికి సంస్కృత భాషాజ్ఞానముండాలనీ, చరిత్ర, తత్వశాస్త్ర విద్యార్థులకు సంస్కృతం నిర్బంధం చెయ్యాలనీ, 1వ తరగతినుండి ఎస్.ఎస్.ఎల్.సి వరకు సంస్కృతం తప్పనిసరిగాను, కి వ తరగతినుండి ఇంగ్లీషుగాని, హిందీగాని బోధించాలనీ, సంస్కృతాన్ని జాతీయ భాషచెయ్యాలనీ, సంస్కృత విద్యార్థులకు పండితులు మార్కులిచ్చేవి పాస్‌చేస్తున్నారనే అపవాదను తొలగించుకోవాలనీ శ్రీఅయ్యంగారు చెప్పారు.

శ్రీ జమ్మలమడక మాధవరాయశర్మ ఆంధ్రలో సంస్కృత విశ్వవిద్యాలయం ఏర్పాటు చెయ్యాలనీ, వరళ సంస్కృత బోధనావద్ధతిని అభివృద్ధి చెయ్యాలనీచెప్పారు.

శ్రీ కప్పుగంతుల లక్ష్మణశాస్త్రి సంస్కృత భాషావ్యాప్తి అవశ్యకతనుగురించి సంస్కృతంలో ప్రసంగించారు.

సాయంత్రం సభలకు విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అధ్యక్షత వహించారు.

శ్రేయుతులు నీలంరాజు వెంకటశేషయ్య. అనంతశయనం అయ్యంగార్, వల్లూరి బసవరాజు ప్రసంగించారు.

ఇరాన్ ప్రధానితో భారత ప్రధాని చర్చలు

టెహరాన్, జనవరి 11

భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ విమానాశ్రయంలో గంటసేపు ఆగి ఇరాన్ ప్రధాన మంత్రి అమీర్ హోవీదాతో చర్చలు జరిపారు.

లండన్‌లో కామన్వెల్త్ సమావేశానికి హాజరై స్వదేశానికి తిరిగివస్తూ యిక్కడ ఆగారు. భారత కాలమానం ప్రకారం ఉదయం 10.30 గంటలకు యిక్కడకు చేరారు.

పత్రికా విలేకరులతో కొద్దిసేపు ముచ్చటించారు.

భారతీయ దౌత్య అధికారులు, వారి సతీమణులు. టెహరాన్‌లో భారతీయ నివాసులు విమానాశ్రయానికి ఆమె రాక సందర్భంగా విచ్చేశారు.

తణుకులో సబార్డినేట్ కోర్టు

ప్రధాన న్యాయమూర్తిచే ప్రారంభోత్సవం

తణుకు, జనవరి 11

సబార్డినేట్ కోర్టును నేడిక్కడ ప్రారంభోత్సవంచేస్తూ. ఆంధ్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ వి. జగన్మోహనరెడ్డి జిల్లా మునసబు కోర్టుల అధికారం రు 10 000 వరకు పెంచబడిందని ప్రకటించారు

ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహించిన న్యాయశాఖామంత్రి శ్రీ టి. వి. రాజుపులు న్యాయస్థానాలలో కేసులు సత్వరంగానేకాకుండా సముచితంగాకూడా పరిష్కరించబడటం అవసరమని చెప్పారు. ఇటీవల దేశంలో పెచుగుతున్న అరాచక ధోరణులను ఖండించారు.

కోర్టు చూరులు పట్టుకు వ్రేలాడదీసే వృత్తిగా పెట్టుకొన్న లిటిగెంటులను న్యాయవాదులు ప్రోత్సహించరాదనీ. కేసుల పరిష్కారంలో ఔన్యం చెయ్యాలనుకోవడం న్యాయవాదులకేమంత లాభదాయకమైన విషయం కాదనీ చెప్పారు. సబార్డినేటు కోర్టు ఏర్పాటుకు భవనాలు, తగినంత పని ఉన్న తణుకు పట్టుకు ఆదర్శప్రాయమైన స్థలమనికూడ శ్రీ జగన్మోహన్ రెడ్డి అన్నారు.

సివిల్ కేసులను మురగపెట్టకుండా పూర్తిగా పరిష్కరించిన ఒకే ఒక ఆదర్శప్రాయమైన జిల్లాగా ఎళ్ళమగోదావరిజిల్లాను ప్రధాన న్యాయమూర్తి పేర్కొని అభినందించారు.

జిల్లా మునసబు కోర్టుల అధికారాన్ని రు 10,000 లకు విస్తృతంచెయ్యడంతో సబ్ కోర్టులలో పనిరద్దీ తగ్గుతుందనీ. న్యాయవాదులు తమ శేముషీ వైభవాన్ని మరింత అధికంగా ప్రదర్శించడానికి వీలుంటుందని చెప్తూ. ప్రధాన న్యాయమూర్తి తణుకు న్యాయవాదులనంతా కృషికి అభినందించారు.

అంతకుముందు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ. శ్రీ. పి. సత్యనారాయణరాజు చిత్రపటాన్ని శ్రీ జగన్మోహనరెడ్డి ఆవిష్కరించారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షులు అతిథులకు స్వాగతం చెప్పారు.

శ్రీ పోతాప్రగడ శ్రీరామారావు సందేశాలు చదివారు.

కార్యదర్శి శ్రీకె. వి సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

సభాంతంలో కు మారి లత భరతనాట్య ప్రదర్శనం. (వేయిమంది అతిథులుపాల్గొన్న) విందు జరిగాయి.

కాంగ్రెసును ఓడించడమే ప్రధాన లక్ష్యం

శ్రీ భూపేష్ ఉద్ఘాటన

జలంధర్, జనవరి 11

వివిధ రాష్ట్రాల మధ్యంతర ఎన్నికలలో కాంగ్రెసును తుడిచిపెట్టడంతమపా ప్రధాన లక్ష్యమని భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి వర్గసభ్యులు శ్రీ భూపేష్ గుప్తా నేడిక్కడ ఎత్తిక విలేకరులతో అన్నారు.

కాంగ్రెసును ఓడించడంతోపాటు స్వార్థ పరశక్తులను, ప్రత్యేకించి పంజాబ్‌లో ఐక్య సంఘటనలో అనైక్యత సృష్టికి బాధ్యురాలైన జనసంఘాన్ని ప్రతిఘటిస్తామని ఆయన తెలిపారు.

అకాలీదళ్‌తో ఎలా పొత్తు పెట్టుకున్నారని ప్రశ్నించగా. ఆ దృక్పథంలో అకాలీదళ్ అభ్యుదయకరమైనదని అన్నారు.

స్వార్థపూరిత శక్తులను ఒలహీనపరచడం కష్టజీవుల పరిస్థితిని మెరుగుదల చేయడం తమ పార్టీ ఉద్దేశమని ఆయన చెప్పారు

నాగర్‌కోయిల్ ఎన్నికపై ప్రస్తావిస్తూ శ్రీ కామరాజ్ విజయంపై చేస్తున్న శాకిగోల చిలిపితనంగా ఉందని, మధ్యంతర ఎన్నికలలో ఓటర్లపై ఆ ఎన్నిక పెద్దగా మానసిక ప్రభావాన్ని కలుగజేయలేదని శ్రీ భూపేష్ అన్నారు.

అమెరికా నౌకలు రెండు ముంచివేత

వియత్నాం జలాలలో వియత్కాంగ్ దళాలచే

హాంకాంగ్, జనవరి 12

సైగాన్‌కు దగ్గరగల వియత్నాం జలాలలో వున్న రెండు అమెరికా సరుకుల రవాణా నౌకలను వియత్కాంగ్ దళాలు ముంచివేశాయి.

గత నెలలో వియత్కాంగ్ దళాలు జరిపిన మోర్టార్ దాడులలో ఈ నౌకలను ముంచి వేయటం జరిగిందని నేడు ఉత్తర వియత్నాం వార్తాసంస్థ తెలియజేసింది.

నౌకల పేర్లను మాత్రం వార్తాసంస్థ తెలియచేయలేదు.

భారతీయులకు పాక్ వీసాలు

న్యూఢిల్లీ, జనవరి 11

భారత జాతీయులకు వీసాలివ్వటాన్ని పాకిస్తాన్ నిలిపివేసిందన్న వార్తను పాకిస్తాన్ హైకమిషన్ కార్యాలయం నేడిక్కడ ఖండించింది.

పాకిస్తాన్‌కు రావలచుచున్న యాత్రికులకు పూర్వంవలెనే వీసాలివ్వబడతాయని కూడా పాక్ హైకమిషన్ కార్యాలయ ప్రకటన పేర్కొన్నది.

గుంటూరులో హత్య: హంతకుల అరెస్టు

గుంటూరు, జనవరి 12

స్థానిక రైల్వేస్టేషన్‌దగ్గర నిన్న తెల్లవారుజామున లక్కా అంజయ్యను నేవ్యక్తిపై (20 సం॥) రోడ్డు ద్రవిసైపోతుండగా, పొడిచి చంపబడ్డాడు.

చంపిన వారిలో షేక్ సైదులు, షేక్ మస్తాన్ అనే ప్రకాశం పొడిచిన కత్తులతో సహా కొత్తపేట పోలీసుస్టేషన్‌కు వచ్చి సరెండరయారు. నలుగురు కలిసి అంజనేయులును చంపారు.

వారి తల్లి సైదమ్మను, షేక్ మస్తాన్ అనే నల్లోడు అనే యింకొక హంతకుణ్ణి పోలీసులు అరెస్టుచేశారు.

హతుడు అక్కడికక్కడే చనిపోయాడు

టిక్కెట్‌లేని రైల్వేప్రయాణీకుల 'సంఘాలు'!!

ఎలియవాడ, జనవరి 12

రైల్వే ప్రయాణీకులకు సంబంధించిన 'టిక్కెట్ లేని ప్రయాణీకుల సంఘం" ఒకటి ఏర్పడిందనే కుతూహలమైన సమాచారాన్ని నేడిక్కడ పత్రికా గోష్ఠిలో రైల్వే అధికారి ఒకరు తెలియచేశారు.

ఈ సంఘం ఒక బీమా కంపెనీలాగా ఎదిగివేస్తుందట బొంబాయి రైల్వే డివిజన్‌లో ఇలాంటి సంఘం ఉందనీ, దానికి దుర్గాన్ నగర్‌లో కార్యాలయం, నిల్వలేమీలేవు ఉన్నాయనీ అధికారులు తెలిపారు.

అనుదినం రైళ్ళలో ప్రయాణాలు చేసే కొందరు ఆ సంఘానికి నెలకి ఇంత అని చెల్లిస్తుంటారు టిక్కెట్ కొనకుండా ప్రయాణాలు చేస్తూ ఉంటారు అప్పుడప్పుడు రైల్వే అధికారులు జరిపే మెరుపు దాడులలో ఒకేవేళ వారు దొరికి జుల్మానాలు కట్టాల్సివస్తే, రైల్వేరు చెల్లించిన అడబ్బు రసీదును ఆ సంఘానికి చూపుతానే ఆ డబ్బు వారు తిరిగి ఆ వ్యక్తికి చెల్లిస్తారట.

స్వలాభాపేక్షతో కొందరు 'పెద్ద మనుషులు' ఇలాటివి అక్కడక్కడి నడుపుతున్నారనీ ఆంధ్రలో కూడా ఇలాటివి కొన్ని ఉన్నాయనే అనుమానం కలుగుతున్నదని అధికారులు తెలిపారు.

మధ్యంతర ఎన్నికల ద్వితీయ ఘట్టం పూర్తి

పంజాబ్‌లో 296 నామినేషన్ల ఉపసంహరణ

న్యూఢిల్లీ, జనవరి 10

పశ్చిమబెంగాల్, బీహార్, పంజాబ్, ఉత్తరప్రదేశ్ మధ్యంతర ఎన్నికల ద్వితీయ ఘట్టం నేడు ముగిసింది. నామినేషన్ల ఉపసంహరణలకు గడువు నేటితో ముగియడంతో ఎన్నికల సరంభం నూతన దశలో ప్రవేశించింది. పంజాబ్‌లోని 104 శాసనసభ స్థానాలకు 470 మంది సభ్యులు పోటీ చేస్తున్నారు

పంజాబ్‌లో 1967 సార్వత్రిక ఎన్నికలలో 602 మంది అభ్యర్థులు పోటీ చేశారు. ఈ పర్యాయం దాఖలుచేయబడిన 880 వ్యక్తుల నామినేషన్ పత్రాలలో 14 తిరస్కరించబడినవి, 866 మంది ఉపసంహరించుకున్నారు.

13 స్థానాలలో ముఖాముఖి పోటీ జరుగుతున్నది. వీటిలో 9 స్థానాలలో కాంగ్రెసు 5 అకాలీ సభ్యుల సవాలును ఎదుర్కొంటున్నది.

23 స్థానాలలో త్రిముఖ, చతుర్ముఖ పోటీ జరుగుతున్నది

లూధియానాజిల్లాలోని పాయల్ నియోజకవర్గంలో అకాలీదళ్ టికెట్ పై పోటీ చేస్తున్న మాజీ కాంగ్రెసు ముఖ్యమంత్రి శ్రీ రారేవాలా తన పాత ప్రత్యర్థి శ్రీ బియంత్ సింగ్ (ఇండి) తో ముఖాముఖి పోటీ పడుతున్నారు. ఈ నియోజకవర్గంలో పోటీకి నామినేషన్‌లు దాఖలు చేసుకున్న ఇరువురు కాంగ్రెస్, ఇరువురు ఇండిపెండెంట్ సభ్యులు నేడు నామినేషన్‌లను ఉపసంహరించుకున్నారు,

పశ్చిమ బెంగాల్

పశ్చిమబెంగాల్ మధ్యంతర ఎన్నికలలో 280 శాసనసభ స్థానాలకు 1000 మందికిపైగా పోటీ చేస్తున్నారు.

కాంగ్రెసు; ఐక్యసంఘటన, లోక్‌దళ్, ఇండియన్ నేషనల్ డెమోక్రటిక్, బెంగాల్ నేషనల్‌పార్టీ, బోగ్రినిస్ ముస్లింలీగ్‌లు ప్రధానంగా పోటీ చేస్తున్న ది ఇండిపెండెంట్‌ల సంఖ్య 1967 లో కన్నా తక్కువగానే వుంది.

1967 సార్వత్రిక ఎన్నికలకన్నా ఈ పర్యాయం ఎక్కువగా ముఖాముఖి పోటీలు జరుగుతున్నవి.

కలకత్తా నగరంలోని 23 స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థుల సంఖ్య 97 నుండి 79 కి తగ్గిపోయింది.

బీహార్

బీహార్ శాసనసభలోని 318 స్థానాలకు నామినేషన్‌లు దాఖలు చేసినవారిలో 50 మందికి పైగా మాత్రమే నామినేషన్‌లు ఉపసంహరించుకున్నారు. మొత్తం 2500 మంది నామినేషన్‌లు దాఖలుచేశారు.

పార్టీలవారీ పోటీ ఇలావుంది :

కాంగ్రెస్ - 318. జనసంఘ్ 290, సంయుక్త సోషలిస్టుపార్టీ - 190, వి. యస్, పి. 90. కమ్యూనిస్టుపార్టీ - 170, జనతా పార్టీ - 170. మార్క్సిస్టుపార్టీ - 30. భారతీయ క్రాంతిదళ్ - 225, సోషలిస్టులు - 150 లోక్ తాంత్రిక్ కాంగ్రెస్‌లు - 125, ప్రొటెస్టు డ్లాక్ దాదాపు 200 స్థానాలు.

గత సార్వత్రిక ఎన్నికల్లో 2819 మంది అభ్యర్థులు నామినేషన్‌లు దాఖలు చేసుకున్నారు.

ఉత్తరప్రదేశ్

ఉత్తరప్రదేశ్ రాష్ట్రశాసనాలు అంచనంలో అలజడి జరిగేటట్టున్నది. దాదాపు అన్ని నియోజకవర్గాలలోను బహుముఖ పోటీలు జరుగుతున్నవి.

అలహాబాద్ జిల్లాలోని 14 శాసన సభ స్థానాలకు 101 మంది పోటీ చేస్తున్నారు.

కాన్పూరుజిల్లాలోని 14 నియోజకవర్గాలకు పోటీ చేస్తున్నవారిలో 19 మంది నేడు ఉపసంహరించుకోగా ప్రస్తుతం 108 మంది రంగంలో మిగిలారు.

ఉత్తరప్రదేశ్ శాసనసభలోని 425 స్థానాలకు 3600 నామినేషన్‌లు దాఖలు అయినాయి. వాటిలో 31 మాత్రమే తిరస్కరింపబడినవి. 1967 ఎన్నికల్లో దాఖలు అయిన 3030 నామినేషన్‌లలో 34 తిరస్కరింపబడినవి.

ప్రస్తుతం 7 అఖిల భారత పార్టీలు 1755 మంది అభ్యర్థులను పోటీపెట్టాయి.

ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తా నరోజినీనగర్ నియోజకవర్గంలో ఏనుగుపై పోటీని ఎదుర్కొంటున్నారు. శ్రీ గుప్తా రాణికెట్ స్థానం నుండి గూడా పోటీచేస్తున్నారు.

నాగాలాండ్

నాగాలాండ్ సార్వత్రిక ఎన్నికలలో 148 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

శాసనసభలోని మొత్తం 52 స్థానాలలో 40 స్థానాలకు ప్రస్తుతం ఎన్నిక జరుగుతున్నది.

భారత - పాక్ వివాద పరిష్కారానికి సమష్టి యంత్రాంగం

అవసరమని పాక్ సూచన

న్యూఢిల్లీ, జనవరి 11

భారత, పాకిస్తాన్‌ల వివాదాల పరిష్కారానికి సమష్టి యంత్రాంగం అవసరమనే అభిప్రాయానికి పాకిస్తాన్ ప్రాధాన్యత యిస్తుందని న్యూఢిల్లీలో పాకిస్తాన్ హైకమిషన్ నేడు ఒక పత్రికా ప్రకటనలోనూచనప్రాయంగా తెలియజేసింది. భారత్ నిన్న చేసిన ప్రతిపాదన దృష్ట్యా పై ప్రకటన చేయబడింది.

ద్విపక్ష సంప్రతింపులలో భారత - పాకిస్తాన్ వివాదాల పరిష్కారం విషయమైన సందర్భంలో, ఏ భారత - పాకిస్తాన్ యంత్రాంగమైనా మధ్యవర్తిత్వానికి, మధ్యవర్తి ఎన్నికకు పరిష్కారానికి అవకాశం కల్పించాలని అయూబ్ ఖాన్ సూచించారు.

భారతవిదేశాంగ మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ కేవల్‌సింగ్‌కు, పాకిస్తాన్ హైకమిషనరకు మధ్య నిన్న జరిగిన సమావేశంలో, భారత-పాకిస్తాన్ వివాదాల పరిష్కారానికి ఏర్పాటుచేయబోయే యంత్రాంగాల సమన్వయ సందర్భంగా, పాక్ హైకమిషనర్ తమ ప్రభుత్వ వైఖరిని పునరుద్ఘాటించారు.

సమష్టి యంత్రాంగం మధ్యవర్తిత్వానికి దారి తీస్తుందనీ, అందువల్ల ద్విపక్ష సంప్రతింపుల ఆశయానికే అది దెబ్బ కొడుతుందనీ. మూడవపార్టీ జోక్యాన్ని అది తెచ్చిపెట్టుతుందనీ. అందుచేత ఏ విధమైన సమష్టి యంత్రాంగానికీ భారత్ అంగీకరించేలాలేదు.

అయితే పాకిస్తాన్ - భారత ప్రతిపాదనను త్రోసివుచ్చలేదనేది పాక్ హైకమిషన్ ప్రకటనలోని యీ క్రింది అంశంద్వారా స్పష్టమౌతోంది :

ఎన్నికల ఫలితాల వెల్లడికి ప్రత్యేక ఏర్పాట్లు

న్యూఢిల్లీ, జనవరి 10

మధ్యంతర ఎన్నికల ఫలితాల గురించి తాజా సమాచారం ప్రజలకు అందచేయడానికి రంగరాష్ట్రాలలో విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నది.

ఎన్నికల ఫలితాలు చేకరించి. వివరించడానికి పెద్ద పెద్ద బెలిపోస్ ఎక్స్ఛేంజీలలో ప్రత్యేక ఎన్నికల సమాచార కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు.

దేశవ్యాపితంగా ఏర్పాటుచేసే 42 కేంద్రాలలో ఎన్నికల ఫలితాలు లభ్యం అవుతాయి.

ఢిల్లీ ఆకాశవాణి కేంద్రంలో ప్రతి గంటకు ఫలితాలు చెబుతారు.

శ్రీ కామరాజ్‌కు మంత్రి పదవి?

వ్యాఖ్యకు ప్రధాని నిరాకరణ

న్యూఢిల్లీ, జనవరి 11

శ్రీ కామరాజ్‌కు మంత్రిమండలిలో స్థానమిస్తారా అని నేడు ఇక్కడ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని పత్రికలవారు ప్రశ్నించగా సూటిగా సమాధానం చెప్పకుండా శ్రీ కామరాజ్ ఎన్నిక కావడం కాంగ్రెస్‌కు మహా విజయం అని ఆమె చెప్పారు.

కామన్వెల్త్ సమావేశంకుండి శ్రీమతి గాంధి తిరిగి రాగానే పత్రికలవారు వేసిన ఈ ప్రశ్నకు శ్రీమతి గాంధి దమత్కారంగా "నేను పత్రికల సలహాకై వేచియున్నాను" అన్నారు.

కేంద్ర మంత్రిమండలిలో ఆయనను చేర్చుకోవడం జరుగుతుందని వ్యాపించిన వదంతులపై వ్యాఖ్యానించుటకు కూడా ఆమె నిరాకరించారు.

ఎన్నికల ఫలితాల ద్వితీయ ఘట్టం

నేడు ముగిసింది. నామినేషన్ల ఉపసంహరణలకు గడువు నేటితో ముగియడంతో ఎన్నికల సరంభం నూతన దశలో ప్రవేశించింది. పంజాబ్‌లోని 104 శాసనసభ స్థానాలకు 470 మంది సభ్యులు పోటీ చేస్తున్నారు

కామన్వెల్తు సభలో ప్రతిష్టంభన

సోమవారంనాటికి సమావేశం వాయిదా

లండన్, జనవరి 11

కామన్వెల్తు రాజ్యాల ప్రతినిధులు నేటి తమ సమావేశంలో అందరికీ ఆమోదయోగ్యమైన తుదిప్రకటన ముసాయిదాను రూపొందించే ప్రయత్నంలో విఫలురైనందున సమావేశం వాయిదా పడింది.

రొడీషియాపైన, ప్రస్తుత రాజకీయ పరిస్థితులపైన జరిగిన చర్చల మహాయిదాలను ప్రతినిధులు అంతమముందు ఎరిలించారు

1966 నాటి కామన్వెల్తు సమావేశంలో వలెనే యిప్పుడుకూడ ప్రకటనలో యిదమిత్థాల వాదనలూ పొందుపరచబడవచ్చునని తెలుస్తోంది.

రొడీషియా స్వాతంత్ర్య సమస్యపై కామన్వెల్తు సమావేశంలో ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించేందుకుగాను, తమ అనధికార చర్చలను యీ వారంరోజులోగా ముగించుకొని, కామన్వెల్తు ప్రధానులు వచ్చే సోమవారంనాడు హార్మ్‌బరో భవనంలో మరల సమావేశం కాబోతున్నారు.

కామన్వెల్తు రాజ్యాలమధ్య ప్రజల పరస్పర వలస సమస్యల పరిష్కారానికాను శాశ్వత సంఘాన్నొకదాన్నిస్థాపించాలన్న కామన్వెల్తు కార్యదర్శి అర్నాల్డ్ స్మిత్ ప్రతిపాదనపట్ల కొంత సుముఖభావం వ్యక్తిక మవుతోంది.

ఇందుకు సంబంధించిన ఎత్తకాన్ని కెన్యా. భారతదేశం, బార్బడోస, కెనడా, బోట్స్వానా. సీలోన్, గయానా, పాకిస్తాన్, జమైకా, మారిషస్, ట్రినిడాడ్, టాంజానియా. ఉగాండా. టాంజానియా, న్యూజిలాండ్, సైప్రస్, బ్రిటన్ దేశాల ప్రతినిధులు తయారు చేశారు.

అయితే, కామన్వెల్తు సమావేశంలో రొడీషియా సమస్య. ప్రథమ ప్రాధాన్యత వహించింది. ఒక కోవకు బ్రిటిష్ ప్రధాని విల్సన్. రెండవ కోవకు జాంబియా ప్రధాని కెన్నెత్ కాండా అగ్రశ్రేణిలో నిలబడినట్లు తర్కల వల్ల స్పష్టకమైంది

బలప్రయోగంద్వారా అల్ప సంఖ్యాక శ్వేత జాతి ప్రభుత్వాన్ని కూలద్రోయాలన్న డాక్టర్ కాండా సూచనను బ్రిటిష్ ప్రధాని విల్సన్ వ్యతిరేకిస్తున్నారు. అంతే కాకుండా రొడీషియాలో అధిక సంఖ్యాకులైన ఆఫ్రికన్ల ప్రభుత్వంఏర్పడేదాకా దానికి స్వతంత్ర మివ్వరాదన్న 'నిబ్మార్' వాదానికి కట్టుబడే విషయంలో కూడా విల్సన్ ఊగిసలాటను ప్రదర్శిస్తున్నారు.

'నిబ్మార్'కు నీళ్ళు విడిచే బ్రిటన్ ఆరు సూత్రాలు

రొడీషియా ప్రస్తుత ప్రభుత్వం అధిక సంఖ్యాకుల ప్రగతికై కుంటుపడని పద్ధతులు తీసుకోవాలి. రొడీషియా రాజ్యాంగ చట్టంలో ప్రగతి నిరోధక నిబంధనలు ప్రవేశపెట్టరాదు.

ఆఫ్రికన్ జాతీయుల రాజకీయ ప్రతిపత్తిని వెంటనే పెంచాలి

జాతి వివక్షను అంతంచేసే చర్యలు తీసుకోవాలి.

స్వాతంత్ర్య స్వరూపంపట్ల ప్రజాసీకమంతటి ఆమోదం విషయంలో బ్రిటిష్ ప్రభుత్వానికి తృప్తికలగాలి.

జాతి ప్రవక్తి లేకుండా, అల్ప సంఖ్యాకులపై అధికసంఖ్యాకుల పెత్తనంగాని, అధిక సంఖ్యాకులపై అల్పసంఖ్యాకుల పెత్తనంగాని ఉండదని బ్రిటన్‌కు నమ్మకం కలగాలి.

పై ఆరు సూత్రాలను కొత్తగా ప్రతిపాదించడమే కాకుండా, 'ఫియర్‌లెస్' నౌకపై జరిగిన చర్చల్లో స్మిత్‌కు విల్సన్ చేసిన ప్రతిపాదనలను కూడా బ్రిటన్ వదులుకోలేదని తెలుస్తోంది.

1966 లో విల్సన్ "ఆమోదించిన" నిబ్మార్ సూత్రానికి బ్రిటన్ కట్టుబడి వుండాలన్న అధిక సంఖ్యాక కామన్వెల్తు ప్రతినిధుల విజ్ఞప్తిని విల్సన్ త్రోసివుచ్చారు

జాతుల సంబంధాలలో ద్వంద్వ ప్రమాణాలు

కామన్వెల్తు దేశాలపై డంకన్ శా

జయంతిలాల్ డబుల్ సెంచరీ

న్యూఢిల్లీ, జనవరి 11

నేడిక్కడ జరిగిన అంతర్ యూనివర్సిటీ చెస్ పైనల్స్ పోటీలో ఉస్మానియా యూనివర్సిటీ జట్టు 8 పరుగుల తేడాతో 501 పరుగులు చేసింది. ఉస్మానియా జట్టులోని జయంతిలాల్ 211 పరుగులు సాధించాడు.

జయంతిలాల్, మహేశ్వర్ సింగ్‌లో కలసి రెండవ వికెట్ భాగస్వామ్యానికి మొత్తం 276 పరుగులు సాధించారు. మహేశ్వర్ సింగ్ కూడా అద్వితీయంగా ఆడి జయంతిలాల్‌కు బాగా చేయూతనిచ్చి 131 పరుగులు సాధించాడు.

నిన్న 138 పరుగులకే ఆలౌటు అయిన రాంచీజట్టుపై ఉస్మానియా ఇప్పటివరకు 363 పరుగుల అధిక్యత లభించింది.

ఈరోజు జరిగిన మరొక సెమీఫైనల్స్ పోటీలో దిల్లీజట్టు 4 వికెట్లతేడాతో 230 పరుగులుచేసి, మొదటిఇన్నింగ్స్ చేరుకు 53 పరుగుల అధిక్యతను సంపాదించింది.

స్కోరు వివరాలు:-

ఉస్మానియా మొదటిఇన్నింగ్స్ 8 వికెట్లకు 501 పరుగులు (అనిష్ 26 మహేశ్వర్ సింగ్ 131, జయంతిలాల్ 211. ఇనాక్ ఖాదార్ 45, మిర్జా 89 పరుగులకు 2 వికెట్లు వర్సస్ 45 పరుగులకు 2 వికెట్లు.)

మెడికల్ కాలేజీల టెన్నిస్ పోటీలు

కాకినాడ, జనవరి 11

కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీ నిర్వహించిన అఖిల భారత మెడికల్ కాలేజీ పోటీలో గుంటూరు మెడికల్ కాలేజికి చెందిన టి సత్యనారాయణ 6-2, 6-1 స్కోరుతో వెంకటాచలంను ఓడించాడు.

ఈరోజు జరిగిన మరికొన్ని పోటీల వివరాలు:

కె. వీరభద్రరావు (విశాఖ) 6-3, 4-6,

ప్రకటన

ప్రభుత్వ సాంకేతిక పరీక్షలు జూన్ 1969

టైప్‌రైటింగ్, షార్టుహాండ్-ఇంజనీరింగ్ సబ్జక్టులు - వ్యవసాయం, డ్రాయింగ్ గ్రేడ్ II (హయ్యరు) - టైలరింగ్, ఎంబ్రాయిడరీ, భారత సంగీతం, నృత్యం సరిఫికేట్లతో సహా వాణిజ్య సబ్జెక్టుల పరీక్షలు:

ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్య, శిక్షణ స్టేట్‌బోర్డు కార్యదర్శి హైదరాబాద్‌చే పై సబ్జక్టులలో నిర్వహించబడే సాంకేతిక పరీక్షలు 1969 జూన్ 4 నుండి ప్రారంభమౌతాయని ఇందుమూలంగా ప్రకటింపబడింది.

పై పరీక్షలకు హాజరు కాగోరు అభ్యర్థులు నిర్ణీత దరఖాస్తు ఫారాలను పెనాల్టీ ఫీజు లేకుండా 10-3-1969 నాటిగాని అంతకు ముందు, ప్రతి దరఖాస్తును 1 రూపాయి పెనాల్టీ ఫీజుతో 25-3-1969 నాటి, అలాగాని ఈ కార్యాలయానికి చేరేట్టు పంపించాలి

ఈ కార్యాలయంనుండి దరఖాస్తు ఫారాలను పొందనిరోజేరాయి తమ అభ్యర్థన ఎలాలతోబాటు తమ స్వంత చిరునామాగల ఎన్‌వెలపను. ప్రతి దరఖాస్తుకు రు 0-25 పైసల చొప్పున చలానాను (దరఖాస్తు ఫారాల ఖరీదుకై) స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ సుండిగానీ, లేక రాష్ట్రంలోని ఏ ప్రభుత్వ ట్రెజరీ సబ్ ట్రెజరీనుండిగాని. XXII-ఎడ్యుకేషన్ ఇ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఎ) ఫీజ్ అండ్ అదర్ రిసీట్సు - గవర్నమెంట్ టెక్నికల్ ఎగ్జామినేషన్స్ - ఫీజ్‌పేర్ నక్లయి ఆఫ్ అప్లికేషన్ ఫారంస్ - జూన్ 1969. వారి పేరున సమాదుచేయించి పంపాలి.

అడ్మిషన్లకు, పరీక్ష కేంద్రాలకు సంబంధించిన వివరాలను, పై పరీక్షలు నిర్వహించబడే ప్రైంటెడ్ ఇతర వివరాలు త్వరలో ఆంధ్రప్రదేశ్ గెజెట్‌లో ప్రకటన రూపంలో దొరకగలవు.

షరా: పై పరీక్షలలో పాల్గొనేందుకై వచ్చే దరఖాస్తు లన్నిటితోటు అభ్యర్థి తాలూకు రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలు పంపాలి అవి గెజెటెడ్ ఆఫీసరుచేగాని లేక ఏ బాధ్యతగల వ్యక్తిగాని లేక ఏ ఆమోదం పొందిన రిజిస్టర్డ్ ఇన్‌స్టిట్యూట్ అధినేతగాని ఆమోదించి పొంది ఉండాలి

కార్యదర్శి,
సాంకేతిక విద్య & స్కిల్లింగ్ రాష్ట్ర బోర్డు
సాంకేతిక విద్య టైప్ రైటింగు సాంస్థానం, ఆంధ్ర ఎస్. హైదరాబాదు

తపాలాశాఖలో ప్రభుత్వ తొత్తు యూనియన్లదుర్యోధనం

విజయవాడ, జనవరి 11

క్రొత్తగా ప్రభుత్వంవారిచే నియమింపబడిన జాతీయ పోస్టల్ యూనియన్ నాయకుడుగా చెలామణి కావడానికి సిద్ధపడుతున్న శ్రీ ఎ బలరామయ్య (అసిస్టెంటు సబ్ పోస్టు మాస్టరు గాంధీనగరం), శ్రీ వి. జగదీశ్వరరావు (గాంధీనగర పోస్టాఫీసు సూపర్వైజరు) తమలిద్దరూ ఇప్పటికీ తమ జాతీయ సమాఖ్యలోని సభ్యులపై తప్పుడు రోపణలు జరపాయించి సమ్మెలను విచ్ఛిన్నం చేయుటకు పూనుకొనుచున్నారు. ఇందులో భాగంగానే గాంధీనగరం టౌన్ ఇన్‌స్పెక్టరుగా ఎన్నికచేసిన శ్రీ డి. లక్ష్మీనారాయణ తప్పుడు కేసులు ఇప్పించుటలో "పెంకపిల్ల" ఎడిటర్‌గారిని ప్రోత్సహించినట్లు తెలియవచ్చుచున్నది. ఈ దుర్మార్గపు గాంధీనగరంలోని పోస్టు ఉద్యోగులకు చెందిన తపాలానిబ్బందికి అసహ్యం చెందుచున్నారు

ఉన్నతాధికారులు పోస్టుమాస్టర్ జనరల్, పోస్టల్ డైరెక్టర్ సకాలంలో దృష్టి కలిగించవలసి ఇట్టి నీతి బాహ్యమైన పనులను అరికట్టవలసి, అట్టి తప్పుడు కేసులను జరపాయించినవారిని, ప్రోత్సహించినవారిని శిక్షించాలని పట్టణ లోని తపాలా ఉద్యోగులు కోరుచున్నారు

మైదాన అడివాసుల సలహా సంఘం

పరిశీలించగలమని శ్రీ సిద్ధారెడ్డి హామీ

విజయవాడ, జనవరి 11

మన్య ప్రాంతాలలోని గిరిజనులకు మైదాన ప్రాంతాలలోని అడివాసి ప్రజలకు మధ్య ప్రత్యేకంగా ఒక సలహా సంఘాన్ని ఏర్పరిచే విషయాన్ని గూర్చి ముఖ్యమంత్రితో సంప్రతించ గలనని గిరిజన సంక్షేమ మంత్రి శ్రీ సిద్ధారెడ్డి నిన్న ఇక్కడ చెప్పారు.

రాష్ట్ర అడివాసి, సంచార, విముక్తి జాతుల మహాసభ సందర్భంగా స్థానిక హిందూ హైస్కూల్‌లో జరిగిన బహిరంగ సభలో పైవిధంగా చెప్పారు.

శ్రీ రేవాల బుర్రిరామయ్య (శెట్టి అధ్యక్షత వహించారు. శ్రీ యుటులు కత్తుల శాంతయ్య, భాస్కరరావు, చలసితారావు, భిక్షాజీ కృష్ణమూర్తి, జీలాల నాయక్, నాంబయ్య, పాపయ్య, చెంచయ్య ప్రభృతులు ప్రసంగించారు.

అభ్యాసనసంఘ అధ్యక్షులు శ్రీ పొన్నా సత్యనారాయణ స్వాగతం చెప్పారు. శ్రీ పొన్నాకోటేశ్వరరావు మహాసభకు వచ్చిన సందేశాలు చదివారు.

బోనస్ చట్టం సవరణ ఆర్డినెన్సు

ఐ. యన్. టి. యు. సి. వాపసుకు హర్షం

మద్రాసు, జనవరి 11

బోనస్ చట్టాన్ని సవరించేందుకు రాష్ట్రపతి యిచ్చిన ఆర్డినెన్సుపట్ల హర్షం ప్రకటించుతూ, బోనస్‌పై యిచ్చే పన్ను రిబేటువల్ల కలిగే లాభాన్ని మొత్తం కార్మికులకు యిచ్చేటట్లు చేస్తే న్యాయం కల్పించినట్లు అయ్యేదని ఐ యన్. టి. యు సి ప్రధాన కార్యదర్శి శ్రీ వి. రామానుజం నేడిక్కడ ఒక ప్రకటన యిస్తూ తెలియచేశారు.

ఈ చట్టం వల్ల రిబేటు, చిన్న సంస్థలలో ఎటిచేసే కార్మికులకికి యే విధమైన బోనసు చెల్లించనవసరంలేదని ఇటీవల ఉత్తరాలు కోర్టు తీర్పు యిచ్చినప్పట్టికీ, యీ సవరణ చాలదని అన్నారు. ఇందువల్ల కార్మికులు బోనసు తీసుకొనే హక్కుకు దెబ్బతగిలిందని అన్నారు. ఎందుచేతనంటే 20 మందికి తక్కువగా ఒక సంస్థలో ఎనిచేసే కార్మికులు యస్ ఎ టి. స్కీములో క్రింద గిలంలో బోనస్ తీసుకొంటున్నారని అన్నారు.

కోతిపంచెం - జూదం

ఆటనాళ్ళకు జుల్మానా తెనాలి మేజస్ట్రేటుచే

తెనాలి, జనవరి 11

తెనాలి పట్టణ శివారు మల్లెపాడులో కోడి పందాలు ఆడుతున్న 15 మంది వ్యక్తులను జూదవ్యతిరేక చట్టంక్రింద నిర్బంధంలోకి తీసుకుని, తెనాలి మెజస్ట్రేట్ వారికి జుల్మానాలను విధించారు.

గత ఆదివారంనాడు జరిగిన దాడి సందర్భంగా పట్టుకొన్న 5 కోడిపుంజులను వేలం వెయ్యగా రు. 24 లు వచ్చాయి.

నూటికి నూరుపాళ్ళు పన్నుల వసూళ్ళు

తూ॥గో॥జిల్లా పంచాయతీలు

కాకినాడ, జనవరి 10

తూర్పు గోదావరిజిల్లాలో నోటిపై చెయ్యబడిన 50 గ్రామ పంచాయతీలు, నోటిపై చెయ్యబడని 114 గ్రామ పంచాయతీలూ 1968-69 సంవత్సరంలో నూటికి నూరుపాళ్లు పన్నులు వసూలుచేశాయి.

రంపచోడవరం బ్లాక్‌లోని మొత్తం 21 గ్రామపంచాయతీలూ నూటికి నూరుపాళ్ళు పన్నులు వసూలు చేశాయి.

కేంద్రబడ్జెట్

(1 వ పేజీ తరువాయి)

బడ్జెటులోటుకూడ తగినంతగా తగ్గడానికి అవకాశమున్నది.

సుంకాల రాబడి దాదాపు రు 100 కోట్లు ఎక్కువయినట్లు తెలుస్తున్నది. ఆహార ధాన్యాల నిల్వలకు కేటాయింపులో విధించిన కోతవలన పొదుపు అయ్యే ధనాన్ని ఇది మి. గి వేస్తుంది.

ఎగుమతులలో పెంపుదల ప్రదేశీ సహాయం వాణిజ్యాల ద్వారానూ, నేరుగానూ లభ్యమవుతూ ఉండటం, రు 10 కోట్ల దాకా మేరకు ఋణభారం పడటంవలన ఎదిగే మెరుగుగా ఉన్నదని అంచనాలు తెలుపుతున్నవి

అదాయం పెరుగుతున్న రైతులకు ప్యాక్టరీ ఉత్పత్తులను లభ్యమయ్యే ద్వారా అధిక ఎక్సైజు రాబడులకున్న అవకాశాలను శ్రీ దేశాయి పరిగణలోకి తీసుకొన్నారు.

1969-70 వార్షిక ప్రణాళికలో కేంద్ర రంగ పెట్టుబడి రు 1320 కోట్లు (కేంద్ర పాలిత ప్రాంతాలకు రు 61 కోట్లు కాక) ఉంటుంది. వచ్చే పనివత్సరం రాష్ట్రాల వార్షిక ప్రణాళికలకు కేంద్ర సహాయం రు. 615 కోట్లు ఉంటుంది. కేంద్ర సహాయం విషయంలో గత యేడాదికి ఈ యేడాదికి మార్పులేదు.

ఆహార ధాన్యాల నిల్వలను గత యేడాది రు. 140 కోట్లు కేటాయించారు. దానిని వచ్చే సంవత్సరానికి రు. 65 కోట్లకు తగ్గించారు

ఎరువుల, క్రిమి సంహారక మందుల లాంటి ప్రాముఖ్యత గలిగిన రంగాలలో ఉత్పాదక శక్తి విస్తరణకు తలపెట్టబడుతున్నారు.

స్థిరత్వంతో పెరుగుదల సాధనకు, బడ్జెటు జమా ఖర్చులు చాలాసంతృప్తికరంగా ఉండేటట్లు 1969-70 యేడాది అర్థిక విధానాలు సాగుతాయి.

ఎగుమతుల అభివృద్ధికి ఈ బడ్జెటులో ఇంకా కొన్ని చర్యలను ప్రకటించవచ్చును ఎగుమతులకు అవకాశమున్న సరకులను స్వదేశంలో వినియోగించడంపై కొన్ని ఆంక్షలు విధించబడుతున్నట్లు తెలుస్తున్నది.

ఎన్నుల రంగంలో. వాణిజ్య మండలుల, పెట్టుబడిదారుల అభిప్రాయాలను, వ్యాఖ్యలను దృష్టిలోపెట్టుకొని ఎన్నుల విధానంపై జూతరింగం వివేదికను ప్రకటించవలసి ఎదిలించడం పూర్తయింది.

1969 లో ఎన్నుల స్వరూపంలో శీఘ్రమైన మార్పులు రావడానికి వాతావరణం సుముఖంగా ఉండవచ్చునని (శ్రీ మురార్జీ గత యేడాది తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. వాణిజ్య సుంకం అభ్యుదయకరంగా ఉండవచ్చునని తెలుస్తున్నది.

వ్యక్తిగత, కంపెనీల పన్నులకు సంబంధించి కొన్ని మార్పులు జరగవచ్చును.

1968 లో సైనిక బలగాల వేతన, భత్యాలను క్రమబద్ధీకరించినదృష్ట్యా వచ్చే యేడాది రక్షణ బడ్జెట్ ఎక్కువగా ఉండవచ్చును.

చతుర్థ ప్రణాళికలో రక్షణ వ్యయం రు. 6 వేల కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు.

ఎరువులమైన ప్రాతిపదికపై కేంద్రానికి రాష్ట్రాలు చెల్లించాల్సిన ఋణాలను కొంత మేరకు తగ్గించడానికి ఆర్థిక మంత్రిత్వశాఖ ఒక పథకాన్ని తయారుచేసింది కేంద్ర, రాష్ట్రాల మధ్య ఆర్థిక సంబంధాలలో మొత్తంగా మార్పు రావాలని కాంగ్రెసేతర ప్రభుత్వాలు డిమాండుచేస్తున్నాయి. కేంద్ర పరిధి రాష్ట్రాలిస్తున్న ఋణాలపై పునః పరిశీలన జరపాలని కోరుతున్నాయి.

1967-68 లో కేంద్రానికి రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు చెల్లించాల్సిన ఋణాలు అడ్వాన్సులు రు 948 కోట్లు ప్రస్తుత యేడాదిలో ఋణాల మొత్తం రు. 855 కోట్లు అయింది.

ఆర్థిక కమిషన్ సిఫార్సుల ననుసరించి రు. 90 కోట్లు రాష్ట్రం వార్షిక ప్రణాళికకు అదనపు సహాయం లభ్యమవుతున్నది.

ప్రస్తుత యేడాదిలో కన్సార్టియం ద్వారా రు 700 లు గాని, రు. 750 లు గాని కొంతగా విదేశీ సహాయం లభించవచ్చునని ఊహిస్తున్నారు.

లంకన్ రేవు కార్మికుల తిరస్కృతి

వైఖరియాకు దుందుడుకు సామగ్రి ఓడలకెత్తడానికి

లండన్, జనవరి 11

నైజీరియాకు బ్రిటన్ ఎంపుకున్న మందుగుండుసామగ్రిని ఓడలకు ఎత్తడాని కిమిడిక్స్ రోబర్డ్ రేవు కార్మికులు నిరాకరించారు.

వీరు నిరాకరించినప్పటికి 6 వందల టన్నుల మందుగుండు సామగ్రిని లోడుచేసే ఓడ కత్తిడి ది

నైజీరియాలోని బీఫ్రా కాంతనూ, హ్యాయు ఎవారిమైన ఎనిపిల్లల ఆకలి చావులూ. మొన్నటాల తమ బి. బి. సి టెలివిజన్ కార్యక్రమంలో చూసినందువల్లనే నైజీరియాకు అందరాదే ఉన్న మందుగుండు సామగ్రిని ఓడలకు ఎత్తడానికి నిరాకరించామన్నారు.

"ఇది నైతిక ప్రవర్తనకు సంబంధించిన విషయం. ఆకలితో మాడుతున్న పిల్లలకు తిండిని బదులు ఒక పెట్టెలో పంపుతున్నాం. వారిని చాల్చి బతుకడానికి ఉపాయి బదులు మరో పెట్టెలో పంపుతున్నాం" అని రేవు కార్మిక ప్రతినిధి హెరిటిపలీ అన్నాడు.

ఈ పనిచుట్టూ కట్టబడ్డమైన కొన్నాళ్ళ ఉపయోగాన్నాయి. మందు గుండు సామగ్రిని ఓడలకు ఎత్తే కార్యక్రమాన్నంతటినీ సైనికులు నిర్వహిస్తారన్నారు.

నాగర్‌కోయిల్ ఎన్నికల్లో జరిగిన అక్రమాలు

మార్క్సిస్టుపార్టీ వ్యాఖ్య

నాగర్‌కోయిల్, జనవరి 11

అధికారుల దౌర్జన్యం, డబ్బు ప్రవాహం, మతతత్వ ప్రచారం మున్నగు అక్రమ పద్ధతులపై జరిగిన నాగర్‌కోయిల్ ఎన్నికలో తమ పార్టీకి తక్కువ ఓట్లు పోల్ అవటం ఏమీ ఆశ్చర్యాన్ని కల్గించలేదని మార్క్సిస్టుపార్టీ పార్లమెంటు సభ్యుడు రాష్ట్ర మార్క్సిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ ఎం. ఆర్. వెంకట్రామన్ నేడు ఇక్కడి అన్నారు.

సిద్ధాంత రాజకీయపరమైన తమ పార్టీ ఎన్నికల్లో పోటీ చేసిందని ఆయన చెప్పారు.

కాంగ్రెసు తమ ఓట్లను పోల్ చేయించి మార్క్సిస్టు కార్యకర్తలు కాంగ్రెస్ గెలుపుకు దోహదం చేశారని పెద్దాపురం పబ్లిక్ వర్క్సు శాఖ మంత్రి శ్రీ కరుణానిధి చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు.

కాంగ్రెస్ సిద్ధాంతాలకు అనుగుణంగా వున్న స్వతంత్రపార్టీని బలపరచకూడదని మార్క్సిస్టుపార్టీ యిచ్చిన సలహాను డి. ఎం. కె. కూటమి చేయచేసిన ఆయన చెప్పారు.

పుల్‌పూర్ లోకసభ నియోజకవర్గంలో 8 మంది పోటీ

అలహాబాద్, జనవరి 12

ఉత్తరప్రదేశ్‌లోని పుల్‌పూర్ పార్లమెంటరీ నియోజకవర్గం ఉపఎన్నికలో 8 మంది అభ్యర్థులు పోటీలో చేయనున్నారు.

ఈ నియోజకవర్గం ఉపఎన్నిక ఫిబ్రవరి 5 వ తేదీన జరుగుతుంది.

కాంగ్రెసు, యస్. యస్ పి., జన సంఘం, పి. కె. డి అభ్యర్థులు, నలుగురు ఇండిపెండెంటులు పోటీ చేయనున్నారు.

కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ కె.డి. మాళవ్యా పోటీచేస్తున్నారు.

హోషియార్‌పూర్

పంజాబ్‌లోని హోషియార్‌పూరు లోక్ సభ నియోజక వర్గానికి జరుగనున్న ఉపఎన్నికలో 5 గురు అభ్యర్థులు పోటీ చేస్తున్నారు

కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ యశపాల్, జన సంఘం అభ్యర్థిగా మనేజర్ జనరల్ జైన్ సింగ్ పోటీచేస్తున్నారు.

అరబ్బు సోషలిస్టు యూనియన్ అభ్యర్థుల విజయం

ఈజిప్టు ఎన్నికలలో

కైరో, జనవరి 11

అరబ్ రిపబ్లిక్ పార్లమెంటు ఎన్నికలలో అరబ్బు సోషలిస్టు యూనియన్‌కు చెందిన అభ్యర్థులు అత్యధిక సంఖ్యలో గెలుపొందారు.

గత బుధవారం జరిగిన ఎన్నికలలో అభ్యర్థుల ఎంపికలో ఓటర్లు స్వేచ్ఛగా వోటు చేశారు. ఈజిప్టులో నాజర్ అధికారానికి వచ్చిన అనంతరం మొదటిసారిగా యీ ఎన్నికలు జరిగాయి.

ఈజిప్టు జాతీయ పార్లమెంటుకు చెందిన 350 స్థానాలకు అరబ్బుసోషలిస్టు యూనియన్‌కు చెందిన అభ్యర్థులే పోటీ చేసినా కొంతమంది అభ్యర్థులను సోషలిస్టు యూనియన్ కార్యవర్గం బలపరచలేదు

అధికార పూర్వకంగా సోషలిస్టుయూనియన్ బలపరచిన అభ్యర్థులే 319 మంది విజయం పొందారు. స్వతంత్రంగా నిలబడ్డ 11 మంది అభ్యర్థులు కూడా గెలిచారు.

జౌళి వేజ్‌బోర్డు సిఫార్సులకు హర్షం

బొంబాయి, జనవరి 11

రెండవ జౌళి వేతన నిర్ణాయక సంఘం సిఫార్సులకు ఐ.యన్.టి.యు సి అనుబంధ సంఘమైన భారత జాతీయ జౌళి కార్మికుల సమాఖ్య తన హర్షాన్ని వ్యక్తం చేసింది

ఈ గుర్తు చూడండి...
అది నాణ్యతకు మీకు గ్యారంటీ.
తక్కువకి ఆమోదింపదగినది.



5. H. P. 1500 R. P. M.

హెచ్. టి. సి.
డీసెల్ ఇంజన్లు
మరియు
పంపింగ్ సెట్లు
ప్రతిచోట దొరుకును.
సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
అసోసియేటెడ్ ట్రేడ్స్
(దక్కన్)
'కే. జి. మాన్షన్'
8570/2, రాష్ట్రపతి రోడ్,
సికింద్రాబాద్-3.

విద్యార్థి సంస్థలకు ఇతోధిక ధనసాయం

అంతర్విశ్వవిద్యాలయ సదస్సు డిమాండ్

వల్లభ్ విద్యానగర్, జనవరి 11

భవిష్యత్ ఎన్నికలలో విశ్వవిద్యాలయాల విద్యార్థి సంబంధించిన విద్యార్థి సంస్థలకు అత్యధిక నిధులను సమకూర్చాలని నేడు ఇక్కడ కాన్. సింహళ అంతర్విశ్వవిద్యాలయ బోర్డు డిమాండ్ చేసింది.

ఈ బోర్డు 44 వ వార్షికోత్సవం సందర్భంగా నేడు ఏర్పాటుచేసిన సమావేశానికి గుజరాత్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు శ్రీ ఉమాశంకర్ జోషి అధ్యక్షత వహించారు.

విద్యా మంత్రిత్వశాఖ ప్రణాళికాసంఘం, విశ్వవిద్యాలయాల గ్రాంట్ కమిషన్‌ను నుద్దేశిస్తూ సమావేశం తీర్మానాన్ని ఆమోదించింది.

ఈరోజు ఉదయం జరిగిన సమావేశంలో విశ్వవిద్యాలయాల ప్రస్తుత స్వరూపాన్ని పునః పరిశీలించి సలహా లిచ్చేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది.

సాంప్రదాయంగా వస్తున్న సిండికేట్లను, సెనెట్లను రద్దుచేయాలని కేరళ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఈ సమస్యపై ఒక నివేదికను యిచ్చారు.

ఆ స్థానాల్లో యూనివర్సిటీ గవర్నింగ్‌బాడీలను ఏర్పాటుచేయాలని అయన సూచించారు. ఈ సమస్యపై విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షులు భిన్నాభిప్రాయాలను వ్యక్తంచేశారు.

ప్రస్తుతమున్న విధానాలను పూర్తిగా మార్చివేయకుండా కొన్ని సవరణలను చేయాలని సమావేశంలో చాలా మంది అభిప్రాయపడ్డారు.

కేవలం చట్టాలద్వారానే విప్లవం సాధించలేమనీ అయితే చట్టాలద్వారా విశ్వవిద్యాలయాల స్వరూపాన్ని మార్చాలని మనం అభిలషిస్తున్నామని సమావేశానికి అధ్యక్షత వహించిన పూనా యూనివర్సిటీ ఉపాధ్యక్షులు డాక్టర్ హెచ్. వి. పటాస్కర్ అన్నారు.

చిత్రప్రదర్శన పొడిగింపబడినది.
తప్పక చూడండి!
విజయవాడ - శ్రీసరస్వతీలో
ప్రతిరోజూ 5 ఆటలు
ఖానే ఖుదా
(మక్కా - యాత్ర - టెక్నికలర్)

ఇదుగో
సంక్రాంతి
సమీపించింది...
కరోనా
పాదరక్షలు ధరించి పండుగ చేసుకోండి.

మీ సమీప కరోనా షాపుకు కుటుంబ సహితంగా వెళ్లండి.
కరోనా ప్రతివారిని ఆనందపరచే సరకును కలిగియున్నది!

కరోనా పాదరక్షలు అరుగవు—చిరుగవు!

కరోనా సాహు కం.లి.
రెజిస్టర్డ్ ఆఫీస్: 221, దాదాభాయ్ నౌరోజి రోడ్, బొంబాయి-1.

CS-148 TL

లీప్‌జిగ్ ప్రదర్శన

ఆంధ్రా ఛాంబర్ ఆఫ్ కామర్స్‌లో సభ

మద్రాసు, జనవరి 9

"1954 లో భారతదేశానికి, జర్మన్ ప్రజాస్వామిక రిపబ్లిక్‌కు మధ్య ద్వైపక్ష వాణిజ్య ఒడంబడిక జరిగినప్పటి నుండీ ఆ దేశంతో భారతదేశపు వాణిజ్యం పెరుగుతూవుంది. 1958 లో మొత్తం వాణిజ్యం 18 లక్షల రూపాయల ఓడుపు మేరకు జరిగగా, 1965 లో రు. 25. 7 కోట్లకూ 1967 లో రు. 34 2 కోట్లకు అది పెరిగింది 1968 లో జర్మన్ ప్రజాస్వామిక రిపబ్లిక్‌తో భారతదేశపు వాణిజ్యం రు. 42 కోట్లకుపెరిగింది" అని మద్రాసులో ఆంధ్రా ఛాంబర్ అఫ్ కామర్స్ అధ్యక్షులు శ్రీ వి. జి. యన్. వి. ప్రసాద్, యీ సంవత్సరం మార్చి 2 నుండి 11 వరకు తూర్పు జర్మనీలో జరగబోయే లీప్‌జిగ్ వాణిజ్య ప్రదర్శన సందర్భంగా జరిగిన సమావేశంలో యీ రెండు దేశాల మధ్య జరుగుతున్న వాణిజ్యాభివృద్ధిని వివరించి. లీప్‌జిగ్ ప్రదర్శనలో దక్షిణ భారత వాణిజ్య సంస్థలు విరివిగా పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఆంధ్రా ఛాంబర్ అఫ్ కామర్స్ భవనంలో జరిగిన యీ సమావేశంలో మద్రాసులోని జర్మన్ ప్రజాస్వామిక రిపబ్లికన్ వాణిజ్య ప్రతినిధి మిస్టర్ ఇకే దక్షిణ భారత దేశంలో లీప్‌జిగ్ ప్రదర్శనకు ప్రతినిధి శ్రీ కాట్రగడ్డ గంగయ్య ప్రసంగించారు.

మిస్టర్ ఇకే లీప్‌జిగ్ ప్రదర్శనను ఎలా ప్రచండ వాణిజ్య సంబంధాలకు హేతువుగా వృద్ధి చెందుతున్నదో వివరించి, యుద్ధానంతరం పూర్తిగా శిథిలమైన తూర్పుజర్మనీ ఆర్థిక వ్యవస్థ గడిచిన యిరవై ఏళ్ళలో ఎలాంటి రోగమించినదీ వివరించారు. ఈ మార్చిలో జరుగనున్న ప్రదర్శనంలో, 65 దేశాలకు చెందిన ఎదివేలమందికిపైగా ప్రదర్శకులు వివిధ వస్తువులను ప్రదర్శిస్తారు. 85 దేశాలకు చెందిన 85 వేలమందికి పైగా క్రేతలు రాగలరని ధారిపబడుతోంది

భారతదేశం 30 వ సారిగా లీప్‌జిగ్ ప్రదర్శనలో పాల్గొనబోతున్నదనీ. వ్యక్తులూ ప్రభుత్వానికి చెందిన 120 కి పైగా భారతీయ వ్యాపార సంస్థలు భారతదేశపు ప్రదర్శనశాలలో తమ సరకులను ప్రదర్శించనున్నవనీ, యిదిగాక 28 పెద్ద భారతీయ వాణిజ్య సంస్థలు వివిధ ప్రత్యేక వాణిజ్య సరకుల ప్రదర్శనశాలలలో తమ సరకులు ప్రదర్శిస్తున్నవనీ శ్రీ కాట్రగడ్డ గంగయ్య తన ప్రసంగంలో చెప్పారు.

సదనంతరం లీప్‌జిగ్ ప్రదర్శనల గురించీ. తూర్పుజర్మనీ జీవితం గురించీ స్లైడ్సు ప్రదర్శించబడ్డాయి.

ప్రపంచకమ్యూనిస్టు ఐక్యతను వమ్ముచేస్తున్న మావోవాదం

—ప్రావ్దా విమర్శ

మాస్కో, జనవరి 11

చైనా కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షులు మావో, ఆయన అనుచరులు ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమాన్ని-సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాన్ని కుంగదీస్తున్నారని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక ప్రావ్దా నేడు తీవ్రంగా విమర్శించింది.

కీలక పదాలుగల వ్యాసాన్ని ప్రావ్దా నేడు ప్రచురించింది.

మావో, ఆయన అనుయాయులు సాంప్రదాయక కమ్యూనిజం యొక్క లక్ష్యాలు, సూత్రాలు, ఎర్రదుతలకు ఏ మేరకు తిలోదకాలు యిచ్చారంటే చైనా కమ్యూనిస్టుపార్టీ పేరుకు మాత్రమే మిగిలివుందని తెలిపింది.

మావోయిజాన్ని ఎట్టుకొని పేలాడుతూ చైనా మార్క్సిజానికి - లెనినిజానికి తిలోదకాలు యిచ్చిందని సమర్థించింది కమ్యూనిస్టు ప్రభుత్వ స్థానే సైనిక, నిరంకుశ నియంతృత్వాన్ని స్థాపించాలని చైనా నాయకులు ప్రయత్నించుకున్నారని తెలిపింది.

స్వదేశంలోని పార్టీతోపాటు, సోషలిస్టు శిబిరంలోని దేశాలపై చైనా వార్తా దాడి చేస్తున్నదనీ, యితర కమ్యూనిస్టు పార్టీలలో చిన్న మురాలను తయారు చేస్తున్నదని విమర్శించింది

మావోయిజం, సోదరపార్టీల అంతర్జాతీయ మహాసభ సన్నాహాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని ప్రావ్దా విమర్శించింది

సోషలిస్టుశిబిరం ఓడ సోదర దేశాల ఉమ్మడి సంస్థలమీద బూర్జువా సైద్ధాంతిక దాడిని జరుపడానికే మావోయిస్టులు యిష్టపడుతున్నారని తెలిపింది.

పెటీబూర్జువా-జాతీయవాద, సోవియట్ వ్యతిరేక వేషగాను, సిద్ధాంత ప్రాతిపదికగా చైనా అమోదిందడం. ప్రాచీన సూత్రాలు పోవర్చి అంతర్జాతీయతతో అవి పనిచేస్తున్నాయని తెలియచేస్తున్నదని తెలిపింది.

నాయకత్వం కొనాలనడం, దాంతో ఘర్షణ పూరణం, సోవియట్ వ్యతిరేక కమ్యూనిస్టు ఉద్యమంలో ఏర్పరచ్చుకోవడం లాంటి పనులు మావో బృందం అంతర్జాతీయ కార్యకలాపాలలో ప్రధాన సూత్రాలని తెలిపింది.

కృష్ణా జిల్లా వారిశ్రామిక సదస్సు

ఈ నెల 25, 26 తేదీల్లో

విజయవాడ, జనవరి 11

ఈ నెల 25, 26 తేదీల్లో యీ క్రింద జరుగనున్న కృష్ణాజిల్లా పారిశ్రామిక సదస్సుకు దర్శనీయమూలాలను నిర్మించుటకుగాను జిల్లాకలెక్టరు శ్రీ సి. యస్. కాష్ణ అధ్యక్షతన అధికారులు, అనధికారులు నేడిక్కడ సమావేశ మయారు

ప్రస్తుతం జిల్లాలోపున్న పరిశ్రమలను సమీక్షించుటానికి కొత్తపరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం కల్గించేందుకూ తీర్చిదిద్దబడిన రెండు రోజుల యీసదస్సులో బృందాలవారీ చర్చలు, సర్వసభ్య సమావేశం, పారిశ్రామిక ప్రదర్శనలు, సినిమా ప్రదర్శనలుకూడా ఉంటాయి.

ప. బెంగాల్‌కు సంబూద్రిపాద్ పయనం

ఎన్నికల ప్రచారానికై

మద్రాసు, జనవరి 11

నిన్న రాత్రి తిరువనంతపురంనుండి